## పెద్ద కథ

''హఠాత్ పునః స్వప్న చైతన్యంలోకి
అసహజ దుఃఖంలోకి
కుహనా చిత్త విచ్ఛిత్తిలోకి
కలలోంచి కలలోకి మేల్కొని''
- వేగుంట మోహనప్రసాద్

ఆ బుధవారపు సాయంకాలం, ఘనీభవించిన చిరు అల లాగా వచ్చి, కిటికీ అంచుమీద, ఆఖరికి పూర్తి అయిన ప్రతిమ లాగా కూర్చుంది.

''బూటి'' అనుకున్నాను, అన్నాను.


'అవును' అంది. ఆ మాట నీలి రంగు ఛాయల్లో నిద్రిస్తున్న తటాకంలో ఒక సువాసన గులక రాయి సృష్టించిన తరంగాల వృత్తాల్లోంచి ప్రసరించిన ధ్వని కిరణంలాగా వుంది.

కిటికీ అంచు మీద కాళ్లాడిస్తూ బూటి.

మంచు తెలుపు గౌన్. రెండు జడలు. పొడుగ్గా అల్ఫ్రీమాదిలాగ, సన్నగా మెరుస్తూ ఆ కళ్ళు! అంథటి విశాలత్వంలోనూ, సున్నితంగా కరిగి సాగిపోయిన విషాదపు చివర్లు.

'లోపలికి రా. కిందికి దిగు' అన్నాను.

అంచు నుంచి కాలు తరువాత కాలు వేసి దిగి, డైనింగ్ టేబుల్ దగ్గరకు నడిచి, ఎదురుగా కుర్చీలో




శరత్కాలపు మేఘాల రంగుల్లోంచి ఒక ఒడ్డుకి చేరుతున్న అలలాగ పారి, పూర్తి అవని ప్రతిమ రూపానికి ఇంకా అంటుకుని వున్న మాయ అక్కడా అక్కడా కనిపిస్తూ వుంటే,

'బూటివేనా నువ్వు?'

'బూటివి [illegible] నువ్వే కదా అంటున్నావ్?'

'అవును, బూటి కాదు, బాబుట్టే వుంది. బాబుట్టే కాదు, కుబ్బ కూడా వుంది.'

పిల్లలకు రెక్కలు వచ్చి ఎవరికి [illegible]రుగా ఎవరి వ్యక్తిత్వాలతో వారు ఎగురుకుంటూ ఎవరి గమ్యాల వేపు వారు కాలం ఫ్లోలోకి వెళ్ళి పోయి, స్థిరపడి పోతూంటే.

ఇద్దరమూ మిగిలి పోయి, ఈ మూడు వేపులా సరస్సువున్న ఇంట్లో వుండి పోయాం. సరస్సులో వలసకి వచ్చే సైబీరియన్ పక్షులు. కిటికీల్లోంచి చూస్తే, వర్షపు బాణాల ములుకులు తగిలి తెల్లటి చిన్న చిన్న ఫౌంటెన్స్‌లాగా, రంగుల మేఘాలు కలిసి కలిసి, నల్లటి బరువుగా మారి, ఆఖరికి తెల్లగా ఈ వర్షం.

కూచుంది.

'నీకు పదమూడేళ్ళు. ఎప్పుడో ఈ ఉషఃకాలన్నో మెనింజైటిస్ నిన్ను పూర్తిగా పడగొట్టేస్తే, బాధకి విడుదలగా, ఆ టెరిబుల్ బాధకి విడుదలగా నీ ఆఖరి వూపిరి అక్కడ... అక్కడ నికరాగ్వాలో? - మేడ పాడులో? - ట్రింకోమలీలో? - మార్మ్కిన్‌లో - ఆ రోజు ఆ ఉషఃకాలపు చలిగాలిలోకి, ఆ సాయంత్రపు మొదలయ్యే చీకట్లోకి, ఆ దుఃఖం ఎండి ఆరిపోయిన ఇంట్లోంచి వెళ్ళిపోయావ్. ఇప్పుడు ఈ బుధవారం, ఈ అక్టోబర్ నెలాఖరి బుధవారం, ఈ వర్షపు సాయంకాలం కన్నీట్లోంచి వచ్చావ్, ఏ పిలుపు విన్నావో. ఓ మై డియర్, ఈ ప్లేట్లో వున్న బిస్కట్లు తిను.

బూటి ఆకలిగా, వరసగా నాలుగు తింది. పాట్

# వలస పక్షుల గానం

లోంచి టీ వెరోకప్పులోమా పోసి, వాది నా ముందుకు తోసింది.

'దారిద్ర్యం, ఆకలి, ఏమీ చెయ్యలేవి తల్లి దండ్రులు, ఆ పాక... ఆ భయంకరమైన బాధ, వొంటి వంతట్నీ తిప్పేసే మెలికలు. అన్నిట్నీ, ఆ ఆఖర క్షణాల మబ్బునీ వదిలి, ఇప్పుదు నువ్వు, నా కోసం, మా కోసం, అవునా?' అన్నాను.

నవ్వింది బూటి. నవ్వితే బుగ్గలు దిగజారుతాయి తెగి పోతున్నాయి, అవునా? ఈ ఏభయి ఏడు సంవత్సరాల జీవితపు వొత్తిడీ నీలో ఏ సంచలనాన్నీ స్థిర పరచలేదు. అభిప్రాయాలు మాత్రమే. అవన్నీ కూడా ఒకటీ ఒకటీ తుదుచుకు పోయాయి. అవి వున్నప్పుదు ఎంతటి ప్రవాహపు ఊపుతోమా విన్ను కదిలించి, నీ జీవితాన్ని మార్చి మలుపులు తిప్పినా -అవును. దేవుడ్ని ఎప్పుడో చిన్నప్పుడే చంపిన నువ్వు మనిషికి కూడా అర్థం ఇవ్వలేక, మనిషి ఆశకు ఎగిరే ముందు జుత్తు ముఖం మీద పదుతూ. నవ్వితే ద్రాక్షపందు నవ్వినట్టుగా.

మెల్లగా అడుగు మీద అడుగువేస్తూ ద్వారం దగ్గర్నుంచి వడిచి వచ్చి టేబుల్ దగ్గర ఒక కుర్చీని లాక్కుని కూచుంది. ఆ కూచోడంలో ఎంత గ్రేస్!

ఒక గులావ్ ఆలీ గజల్ చివరికి వస్తున్న కదలికల చిరుపొరుదల.

బూటి, బాబుట్టి ఒకర్నొకరు చూపి నవ్వుకున్నారు



విషాద రాగపుటంచుల్లాగా.

"దీనికి అర్థం వుండదు. అతి ప్రయాసతో అతి భౌతిక ఆనందంతో కూడబెట్టిన కణాలు, గూదు కట్టిన అణువులు ప్రపంచంలోకి వచ్చి, అన్నాళ్ళు వూపిరి పీల్చి, ఆఖరికి అలా వూపిర్ని బలవంతంగా వదిలేయం... దీనికి అర్థం లేదు. ఏ మంచీ - చెదుల సంఘర్షణ సిద్ధాంతమూ దీనికి అర్థం ఇవ్వలేదు. ఇదంతా అసందర్భం. బుద్ధికి అందనిది".

ఈసారి బూటి కళ్ళల్లో ఏదో మెరుపు. ఒక చిన్న కణం మెరిసింది. విషాదపు చివర్లలోకి కన్నీటి కణంలో ఒక అర్థం వెలిగినట్టుగా. అర్థరాహిత్యాన్ని అర్థం చేసుకున్న మెరుపులాగా.

మాట్లాడ్డం మొదలు పెట్టింది బూటి.

"నీకు అన్ని కమిట్‌మెంట్లూ మెల్లగా, క్రమంగా అర్థం లేదని తెలిశాక, నైరాశ్యపు నిర్వేదంలో వున్నావు, సర్వాన్నీ ధ్వంసం చేస్తూ. నీకు సుఖంగా వుండడం ఇష్టం. కానీ దుఃఖం అన్నది, దుఃఖం అన్నదే నిజమని కూడా అనుకుంటు న్నావు. దుఃఖం కూడా అర్థం లేనిది అవి కూడా నీకు కొన్ని కొన్ని క్షణాల్లో అనిపిస్తూ వుంటుంది. అయితే, ప్రస్తుతానికి వద్దాం. నీకు నేమకావాలి. నేనే కాదు, బాబుట్టి కూడా కావాలి. బాబుట్టే కాదు. కుబ్బ కూడా కావాలి. మేం ముగ్గురం నీకే కాదు, నీ సుశీలకి కూడా కావాలి, కారణాలు వేరైనా."

ద్వారంలో నిలబడి వుంది బాబుట్టి!

బాబుట్టికి తొమ్మిదేళ్ళే. ఆకుపచ్చ అనిపించే నీలి రంగు స్కర్ట్. వెలిసిన గులాబీ, బూడిదా కలిసిన రంగు బ్లౌజ్. ఎరుపు రంగు జోళ్ళు. షాంపూ చేసిన కళ్ళతోనే.

బాబుట్టి మధ్య తరగతి గృహావరణలో ప్లాస్టిక్ పువ్వులా యిమడలేక, నైతిక పట్టాల మీద నడవలేక బొహేమియన్ జీవితంలో కూడా ఊపిరి తీసుకోలేక ఒక జెకొస్లొవేకియా ఇంట్లోంచి తన ఆత్మని హత్య చేసుకుని, ఇలా సైబీరియన్ పక్షిలాగా ఎగిరి వచ్చి, ఈ ద్వారంలోంచి నడిచి వచ్చి ఛైర్ పందు కూచున్నట్టుగా కూచుంది. చేతుల్ని ఒకసారి విదిలించింది. తడిసిన రెక్కల్ని విదిలిస్తున్నట్టుగా.

బిస్కట్లు తీసుకుంది. బూటి ఇంకో కప్‌లో టీ పోసింది బాబుట్టికి. బాబుట్టి అంటే 'నీకు నీ మీద నమ్మకం లేదు. అంటే, నువ్వు నువ్వు అని గట్టిగా, నిజంగా తెలుసుకోకుండా వున్నావు. 'నేను' అనే సరిహద్దుల్ని తుడిచేసుకుంటున్నావు. ఎంత

'అదృష్టం'! ఎంత 'శక్తి' నీలో!'నేను' అనుకుంటూనే ''నువ్వు' లోకి చెదిరి పోతూ వుంటావ్. అది సాధ్యం కాకే నేను ఇలాగ నీ దగ్గరకి వచ్చింది'

నవ్వేను. నవ్వితే రెండు సిగరెట్లు ఒకేసారి కాలు తున్నట్టుగా దగ్గు. దగ్గుని క్రమంగా అణచి అన్నాను. నడుస్తూంటే, అడుగు మీద అడుగు వేస్తున్నట్టుగా అడుగడుగున తెలుస్తుంది. నిప్పు నన్ను నొక్కు కుంటూంటే నొక్కుకుంటున్నట్టుగా, నొప్పి క్షణా లన్నిట్లోనూ పాకురుతున్నట్టుగా తెలుస్తుంది. గోలెం లోని మొక్కకి నీళ్ళు పోస్తూ వుంటే, నీరూ, నీరు రూపం చెందిన వెలుగూ, మొక్క మీద పడి మొక్క చుట్టూ చెదిరి వ్యాపించి, మట్టిలో కలిసినట్టుగా - ఆ ప్రాసెస్ అంతా - ఆ క్షణాల్లో, ఆ క్షణాలన్నీ 'నన్ను'నీ కదిపి ఒక కాస్మిక్ కాన్షస్‌నెస్ లోకి తోస్తాయి. తెలుస్తుంది. తెలియగానే నా ఫ్రాంటీయర్స్ నాకు పోతాయి.

బాబుట్టి బోధపరచుకోటానికి ప్రయత్నిస్తు న్నట్టుగా చూపింది. కాని, నవ్వింది, చివరకు.

నవ్వి, అంది 'నీ శక్తి' కాదేమో అది. అదొక వ్యాధేమో, ఆలోచించావా?'' ఇంతట్లో,

హఠాత్తుగా కుబ్బ.

కుబ్బ ఎక్కడ్నుంచీ, ఎందులోంచీ రాలేదు. అక్కడే ఎదురుగా కుర్చీలో కుబ్బ, ఆరేళ్ళ కుబ్బ. కుబ్బ కళ్ళు తూటాల వెనక భాగాల్లాగా గుండ్రడం. అతి గుండ్రడం. చూపుల్లో మాత్రం తూటా ముందు భాగపు మొనదేల్పుడు, గంభీరంగా అమా యకంగా, వ్యంగ్యంగా, దూకుడుగా, ఆత్రంగా, ఆత్రుతతో,

ఎక్కడో చట్రంలో బిగించిన ఆశయాల ఆఖరి మంటల్లో నేలి వచ్చింది కుబ్బ, దృఢంగా, విశ్వ యంతో, వెతుక్కుంటూ,దయతో... అమిత దయతో. నిదానంగా చూస్తే నీలి రంగు అనిపించే కళ్ళు. గుండ్రడంగా, చివర్లకి వంగిపోకుండా. ఏ గెరిల్లా యుద్ధారణ్యంలోనో, లేటిన్ అమెరికన్ శ్రీకాకుళపు అదిలాబాద్ గోపీ బల్లభ్ పూర్ల మంటల్లో దెబ్బ తగిలి నేరిగిన యువ్వనపు ఆశయాల కణాలు. పతనం అయి కుళ్ళుతోన్న ఆకులతో కలిసి, ఆకు పచ్చటి గాలిలోకి ఎగిరాయి. ఇప్పుడు ఇక్కడ స్థిరంగా కుర్చీ మీద కుబ్బ, నా వేపు కుతూహలంగా, కారుణ్యంతో ఏదో ఒకటి తేల్చాలన్నట్టు చూస్తూ.

'కుబ్బ!' అన్నాను.

'అవును' అంది, ఏ వణుకూ, ఏ రాగపు అవరోహణా ఆరోహణా లేని ఒక దశాబ్దపు శకలం లాగా.

ఇంకో బిస్కట్ పాకెట్ విప్పి, అన్నీ ప్లేట్లో ఒంపేను. ఎడం అరచేతిలో ఒక నాలుగు తీసుకుని ఒకటీ ఒకటీ కొరికి తింది, చప్పుడు చేస్తూ నాలుగు వేపులా దీర్ఘంగా, నిలకడగా చూస్తూ

ముగ్గూరు అలాగే కూచున్నారు: బూటి, బాబుట్టి, కుబ్బ, కుబ్బకి ఒక కప్పులో టీ పోసింది బూటి.

మెదడులో నాలుగు అర్ధగోళాలు విశృంఖలంగా శూన్యంలో తిరుగుతున్నట్టుగా వుంది. వర్షం గాజు కిటికీల మీదపడి జర జర పాముల్లా పాకుడు. గాలి పరుష్ప మీద ఒక హింసాత్మకపు లయతో వీస్తూ.

పైన చలి. లోపల వెచ్చటి చిరుచీకటి. బూటి నిట్టూర్చింది. ఏ మంచి కారణమూ లేకుండా, అర్ధరాత్రి చీకట్లో నదిపక్కన నడుస్తూ నిట్టూరుస్తామే అలాంటి నిట్టూర్పు.

ఇంతలో, సుశీల.

వర్షపు మధ్యాహ్నంలో ఏ కలలూ రాని నిద్ర తీసుకుని, లేచి, కళ్ళని బొటకన వేళ్ళతో నలుపు కుంటూ అర్ధ ఆవులింపుల్తో నడిచి వచ్చింది సుశీల

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు బందర్ నోబుల్ కాలేజిలో చదువు కున్నారు. అక్కడ ఆయన గురుదేవులు శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు గారు.

పట్టాభిగారు ఒకసారి కాలేజి ఫంక్షన్లో తన ప్రసంగంలో నాయుడుగారిని ఉద్దే శించి ''మా గురువుగారు చాలా గొప్ప వారు. సరస్వతీ స్వరూపులు. పాఠాలు బాగా చెప్తారు. కానీ క్లాసులకు మాత్రం చాలా ఆలస్యంగా వస్తారు'' అన్నారు.

అందుకు నాయుడుగారు కోపం తెచ్చుకోకుండా పకాపకా నవ్వుతూ ''నేను రోజూ ఆలస్యంగా వచ్చి పాఠాలు చెప్తేనే పట్టాభి ఇంత గొప్పవాడయ్యాడు. మరి నేను సరిగ్గా సమయానికొచ్చి పాఠాలు చెప్తే ఇంకెంత వాడయ్యేవాడో, ఆ కోపమంతా ఇలా తీర్చుకుంటు న్నాడు'' అని చమత్కరించారట.

పడక గదిలోంచి. పూర్తిగా ఒకసారి ఆవులించి సోఫా మీద కూచుంది.

'టీ నాక్కూడా చేశావా?'

పాట్‌లోంచి టీ కప్పుల్లోకి పోసి, తీసుకుని వెళ్ళి అందించాను.

'చీకటిగా వుంది. లైటు వెయ్యి' అంది, టీ అందుకుంటూ.

'ముందు అటు చూడు. ఎవరొచ్చారో చూడు'

సగం తెరచిన కళ్ళల్లో ముందుగా నమ్మలేనిది అన్న ఆశ్చర్యం. తరువాత బోధపడుతోంది అన్నట్టు కళ్ళల్లో కదలిక, సూచనగా.

'వాళ్ళేనా?'

'అవును'

బూటి, బాబుట్టి, కుబ్బ ఒకే సారి లేచి వాళ్ళ ఉనికిని తెలియజేస్తూన్నట్టు, స్థిరపడుతున్నట్టు తలలు వంచేరు, వినయంగా

'అమ్మా' అన్నారు, ఒకే సారిగా

సుశీల నవ్వింది, నవ్వితే, అమాయకత్వంలో పూర్తిగా కరిగిపోయిన ఆహ్లాదం.''వొచ్చేశారా? ఎన్నాళ్ల నుంచో మీ నాన్న మీ కోసం కలలు కంటున్నారు. అయితే, వచ్చేశారన్నమాట. మరి, కొన్నాళ్లే వుంటారా, లేక వాళ్లల్లాగా మీరుకూడా కలిసి వుండి మళ్లీ వెళ్లిపోతారా?''అంది సుశీల. భూత వర్తమానా ల్లోంచి దారపు పోగుల్లాగా భవిష్యత్తుల్లోకి సాగేదారులు ఊహించుకుంటూ, వాటికి ప్రణాళికలు వెయ్యడం స్వభావంగా వున్న సుశీల.

''అదంతా మీ మీదే కదా ఆధార పడి వుంది' అంది బూటి.''అవును... అయితే'' అని వూరుకుంది సుశీల. ముగ్గుర్నీ, ఒకరి తర్వాత ఒకర్నీ, అందర్నీ ఒక్కసారిగా చూస్తూ.

''నువ్వు ఎప్పుడూ వర్ణించే వాడివి. అచ్చు అలాగే వున్నారు'' అంది, గట్టిగా నవ్వుతూ. టీ కప్పు టేబుల్ మీద పెట్టి వాళ్ల దగ్గరకు వెళ్లి, వాళ్లని మళ్లీ మళ్లీ చూసింది. ''జ్ఞాపకం వుందా నీకు వీళ్ల గురించి చెప్పింది అంతా?'' అన్నాను ఆశ్చర్యపు స్వరంలో ప్రశ్న కలుపుతూ.

టేబుల్ లైటు వెలిగించి, ఆ గోళపు కాంతిలో సోఫాలో కూర్చుని, ఆ కాంతి తన ముఖం మీద సగం పడుతూ వుంటే, అంది సుశీల:

''జ్ఞాపకమా? జ్ఞాపకాలు నీకేనా? నాకు లేవా! నీకు పది వుంటే, నాకు ముప్పయి. చెప్పమంటావా! ఆ వూర్లో ఒక బెంచి మీద కూచున్న జ్ఞాపకం. సాయంత్రం నది పక్కనే వేసవి కాలం అఫ్ కోర్సు. అలాంటి సాయంకాలాల్లో, కాళ్ల పైకెత్తుకుని చేతులు రెండూ మణికుల చుట్టూ తిప్పి పట్టుకుని కూచోడం నా అలవాటు. తల,కుర్ర బెంచీ వెనక భాగానికి ఆన్చి, అక్కడ్నుంచి నది అవతల వున్న మేఘాల్లాంటి కొండల్ని చూడ్డం అలవాటు. ఎవరో ఫ్లూట్ వాయిస్తు న్నారు మెల్లగా నదిపక్కన వున్న పాక హోటల్లో, నదికి అటువేపు ఛుక్ ఛుక్ మంటూ రైలు వెళ్తోంది మెరిసే పొగలోంచి!''

అవును. జ్ఞాపకాల ముక్కల అస్తవ్యస్తపు సము దాయమే జీవితం కాబోలు. మనం వుందనుకున్న పేటర్న్ అసలు వున్నది కాదు. మానవ జీవితం మీద మనం మన అవసరాల కోసం యింపోజ్ చేసినది. ఆ పేటర్న్ లేకపోతే జీవితం సాగదు, సాగాలని మనం భౌతికంగా, మానసికంగా అనుకుంటున్నాం. కాబట్టి దాన్ని తీసేస్తే, అది లేదూ అనే నిర్ధారణకి వస్తే అది నిజంగానే లేదు కాబట్టి, మనకి స్వేచ్ఛ. ఆ స్వేచ్ఛలో, ఆ స్వేచ్ఛతో మన వునికిని మనమేమైనా చేసు కోవచ్చు. ఎన్నిక మనది. మనం సృష్టించిన యీ ప్రపంచంలో మనం ఎప్పుడూ ఆగంతుకులమే, భయంతో బతుకుతూ, ఆ భయాన్ని వివిధ రూపాలతో, రంగులతో ఎప్పుడూ కప్పుకుంటూ.

'వ్యారీ' ఏమో అంది కదా కుబ్బ, కొద్ది నిమిషాల క్రితమే.

సుశీల లేచి, తిరిగి వాళ్ల దగ్గరకు వెళ్లి ముందు బూటి తల మీద చెయ్యి వేయబోయింది.

మెరుపులు, ఉరుములు ఒకటి తరువాత ఒకటి, ఒకదాన్లో ఒకటి కలిసిపోతూ, దీర్ఘంగా విరుచుకుంటూ, ముక్కలవుతూ, తెగిన తీగల్లాగా, శకలాలయిన వజ్ర మృదంగపు నాదం లాగా దగ్గరగా దూరంగా అంతటా.

ఖాళీ జాగాలు అక్కడ.

మళ్లీ సుశీలా, నేనూ, ఈ నెచ్చటి చీకటిలో పరిమితంగా పరుచుకొన్న విద్యుత్కాంతిలో

'మళ్లీ వొస్తారు. మనకి వాళ్ల అవసరం వుంది. వాళ్లకి మన అవసరం వుందో లేదో తెలియదు గాని. మన పక్షులు ఎగిరి పోయాయి. వీళ్లు యీ సీజన్ అంతా వుంటారు' అన్నాను. హేతుబద్ధంగా, సముదాయింపుగా ప్రకృతినీ మానవ ప్రకృతిని పూర్తిగా ఆహ్వానిస్తూ, దేనిని, నేటినీ, ఎవరినీ తోసి పుచ్చకుండా, నేలమీదే నిలుస్తూ నిలబడుతూ ఎటో తేలిపోకుండా.

* * *

మూడు నాలుగు గంటల అవిరామ విద్యుత్కాంతతో తెగిన నీరసపు వేడి సాయంకాలాలూ, రాత్రుల మొదళ్లూ. ఇద్దరం నిభయి నిడేళ్ల అనుభవాల సొగులం. కలిసి ముప్ఫయి నిళ్లగా సొగుచేసిన అనుభవాలు. ఆ ఉక్కపోసే సాయంకాలాల విసుగుతో వరండాలో కుర్చీలో కూచుని, విసిన కర్రలతో విసురుకుంటూ సరస్సులోని వలస పక్షుల వేపు చూస్తూ, దగ్గర దగ్గరగా వున్న ద్వీపాల మధ్య క్రిస్ క్రాస్‌గా పోయే నౌకల్లా అప్పుడప్పుడు పిలుపందే దూరానికి వచ్చిన దగ్గరతనపు మాటలు. జ్ఞాపకాల్ని వదిలి, భవిష్యత్తు గురించి అతి జాగ్రత్తగా సొగు చేసిన వివరాలు.

'ఏదేనా ఒక ప్రయాణం గురించి చెప్పు' అంది సుశీల అప్పుడే తయారు చేసి తీసుకువచ్చిన లస్సీ సిప్ చేస్తూ

'మనం యింకో కొన్ని నెలలు పోతే యిక్కడ్నుంచీ కూడా వెళ్లిపోతాం. పాత యిల్లు బాగు చేసుకుంటాం. అక్కడ కొన్నాళ్ళు వుండి, ఉత్తరం వేపు మళ్లీ ప్రయాణం చేస్తాం, మార్పుకోసం. ఒక నెల పోలిడే డిసెంబరులో''

'డిసెంబరు ఏ తారీఖు?'

'యిరవయి రెండు'

'మళ్లీ యిటువేపు యీశాన్యానికి వద్దా?'

'వద్దు. మనం యీ యీశాన్యపు గాలిలో సాగించాం యిన్ని సంవత్సరాలు. కొత్తదనం కావాలి'

'మరి ఉత్తర దిక్కు కూడా పాతే కదా.'

'వెలిసిపోయిన ఫోటోగ్రాఫ్‌లా మాత్రమే వుంది. దాన్ని తిరిగి శుభ్రపరచి టచ్ చేద్దాం'

'సరే చెప్పు'

'మధ్యనించి చెప్తాను. ఎక్స్‌ప్రెస్ ఝాన్సీ స్టేషనులో ఆగివుంటుంది. టీ తాగుదాం అని అనుకుంటాం'

'ఇద్దరికీ చెరో కప్పా, యిద్దరికీ ఒకటి చాలా?'

'ఒకటి చాలు. సిగరెట్లు మానేసిన తరువాత టీ ఎక్కువగా తాగడం అలవాటు పోయింది కదా'.

'అయితే, ఒక కప్పు టీ, సమోసాలు?'

'ఎన్ని?'

'అయిదు'

'నీకు మూడూ, నాకు రెండూ, తింటూ, టీ చెరో సిప్పూ'

> పట్టాభి సీతారామయ్యగారి బాల్య స్నేహితుడు ఒకరు వచ్చి "నాకు రెండు వేలు అప్పు కావాలి. ఒక షావుకారు ఇస్తానన్నాడు కాని వడ్డీ రూపాయి చొప్పున కావాలన్నాడు. అంచేత నీ దగ్గర తీసుకుందామని వచ్చాను" అన్నాడు.
>
> "నా దగ్గరయితే వడ్డీ ఎంత అనుకున్నావు?" అడిగారు పట్టాభిగారు.
>
> "తెలుసు. ముప్పావలానేగా. నీ బాకీ ఐదు నెలల్లో తీరుస్తా" అన్నాడు మిత్రుడు.
>
> "నా దగ్గర అప్పు తీసుకుంటే నూటికి నెలకు పావలా చొప్పున రెండు వేలకు ఐదు రూపాయలు లాభం. ఐదు నెలలకు పాతిక. షావుకారు దగ్గర తీసుకుంటే నీకు పాతిక రూపాయలు నష్టం. ఆ పాతిక నేనిస్తాను. నువ్వు షావుకారు దగ్గరే అప్పు తీసుకో. నీ అవసరం గడుస్తుంది. మన స్నేహం నిలుస్తుంది" అన్నారు పట్టాభిగారు.
>
> సేకరణ : గొల్లపూడి శైలజ

'ఝాన్సీ నించి గ్వాలియర్ రన్, సాయంకాలం నాలుగున్నర శీతాకాల సమయం. నాలుగా పడే సచ్చటి ఎండ ఎదురు కిటికీకి దగ్గరగా కూచున్న నీ ముఖం మీద పడుతూ వుంటుంది. ఎండ నీ కళ్ళమీద పడి, నీ కళ్ళు చిన్నవయి, వాట్లో మన అమ్మాయి అమాయకత్వం విశితంగా కనిపిస్తుంది.'

'అబ్బో'

'ఆ చూపులో నేను వివశత్వపు ఆనందంలోని బుడగలాగా లేస్తాను.'

**"Facts, Please."**

'మన కాశీ జ్ఞాపకాలు నూతనత్వపు పొర కప్పుకుని మెరుస్తాయి. అవి నాకు-'' '-ప్రయాణం చేస్తున్నాం. చెప్పు.'

'అవును. మొరేనా స్టేషన్లో ఆనుకోకుండా ఆగుతుంది రైలు. అప్పుడెక్కి వుంటారు వాళ్ళు ఒక గంట తరువాత, ఏడున్నర గంటల సమయంలో... బందిపోట్లు... ముసుగులు... కర్రలు... తుపాకులు-''

'—చీకలాంటి డ్రామా చాత కాదు.

**Facts, Please!**

—ఆలోచిస్తున్నాను. కళ్ళకి కన్పించడం లేదు స్పష్టంగా.

ఇంతలో డ్రాయింగ్ రూమ్ ద్వారంలోంచి ముగ్గురూ - బుటి, బాబుట్టి, కుబ్బ బెలూన్లు గాలిలోంచి ఎగిరి వచ్చినట్టుగా నడుస్తూ చేరేరు. నాలు కుర్చీల్లో కూచున్న మా దగ్గరికి మూడు మోడాలు లాక్కుని కూచున్నారు.

బూటీ అంది: 'మళ్ళీ చెప్పండి మొదట్నించి, ప్రయాణం గురించి బందిపోట్లు వద్దు, అరుపులూ, కేకలూ, రక్తపాతం వద్దు. అమ్మ అన్నట్లు **all facts please.**'

స్వరంలో అణకువ, అభ్యర్థన, కాని బలం కూడా.

నాకు కూడా బలం వుంది.

'అయితే యీ ప్రయాణం గురించి చెప్తను. ఒక వృత్తాంతం చెప్తాను,

**all facts**

కాఫ్కా ఫీవ్స్'.

బాబుట్టి తన సెంట్రల్ యూరోపియన్ కళ్ళతో చూస్తూ.

'అవును' అన్నట్టుగా కుబ్బ కనురెప్పలు రెండు సార్లు గబగబా మూసి తెరిచింది. నొళ్ళు సర్దుకుంది.

'ఉండండి' అని చెప్పి లోపలికి వెళ్ళి, లస్సీ గ్లాసుల్లో నొంపి, గ్లాసులు తీసుకుని వచ్చి, ముగ్గురుకీ యిచ్చాను. సంతోషంగా తీసుకున్నారు, తలల గేస్‌ఫుల్‌గా వంచి, 'నువ్వు లోపలికి వెళ్ళినప్పుడు, నేను అమ్మని అడిగాను నాన్నకి కాఫ్కా అంటే యిష్టమా అని, 'అంది బాబుట్టి.

'ఏమిటి చెప్పింది అమ్మ?'

'కాఫ్కా మనల్ని ఎక్కడికి తీసుకు వెళ్ళడు కాబట్టి నీకు యిష్టం అని'అంది.

మనం ఎక్కడకూ వెళ్ళలేం అని చెప్పాడని నీకు యిష్టంట.'

అవును ఎక్కడకు వెళ్ళడం? జన్మించగానే, యీ వెంటాడుతూ వేటాడే శూన్యం. ఊపిరి తియ్యడం మొదలుపెట్టగానే, గొంతు నొక్కినట్టు యీ డ్రైనెస్, యీ గాలి లేనితనం, నాలుగు గోడల మధ్యా బందీ అయినట్టు వుండడం, తరువాత ఎన్నిక మనదయినా, స్వేచ్ఛ ఫీల్ అయినా, దానితో వచ్చే, దాని వలనే వెనువెంటనే వచ్చే 'భయానకమైన బాధ్యత.

సరే, యీ గొడవ యిప్పుడూ ఎప్పుడూ వున్నదే.

'మొదలు పెట్టమంటారా?'

ఇంకా నవంబర్ నెలేగాబట్టి, ఉక్కగానే వున్న

రాత్రి ఎనిమిది గంటలకే సరస్సులోను, కాంపౌండ్‌లో గడ్డిమీదా, పొగమంచు, చుట్టూ నల్లటి దూదిలాగా నిశ్శబ్దం. దూరంగా ఒక బి.ఎస్.ఎఫ్. ట్రాక్ గేర్లు మార్చుకుంటూ కొండ ఎక్కుతున్న శబ్దం.

కళ్ళు మూసుకున్నాను.

చెప్పడం మొదలుపెట్టేను. జరగబోయే వృత్తాంతం.

* * * * *

ఆ రోజు ప్రయాణం నాకు అంత పెద్ద కష్టమయినదీ కాదు, ఎక్కువ సమయం పట్టేదీ కాదు. అలా అని జాలీ ట్రిప్పూ కాదు. చాలా సామాన్యమైన ప్రయాణం. ప్రయాణానికి ఒక చిన్న కారణం కూడా వుంది. ఇంటి నించి బయులుదేరి గువ్వలవాని పాలెం వెళ్ళి, అక్కడ భగవంతం గారిని కలియాలి. జంక్షన్‌కి వెళ్ళి అక్కడ బస్సు ఎక్కాలి.

అది ఆరు రోడ్లు కలిసే జంక్షన్. చుట్టూ దుకాణాల కాంప్లెక్స్. ఆ వరసలో కిళ్లీ దుకాణం. అక్కడకు వెళ్ళి చంటి చేత్తో రెండు జర్దా కిళ్లీలు కట్టించుకోవాలి ముందుగా. రత్నా జర్దా.

ఆర్డరిచ్చాను చంటికి.

ఒక మనిషి నా పక్కగా నిలబడి వున్నాడు. దగ్గుతూ, దగ్గుతూ, దగ్గు ఆపిన తరువాత 'గార బంధ' అనే అంటున్నాడు. 'గా' దీర్ఘంగానూ, 'ర' ఏమో'ల'కి 'ర'కి మధ్యని పలిపినట్లుగానూ, తరువాత కొంచం వ్యవధి యిచ్చి, 'బంద' అని తలుపులు దభాలు వేసినట్లుగానో, పై పళ్ళతో కింద పళ్ళని కసిగా బాదినట్లుగానో, ఆఖరికి కొంతగాలి నోట్లోంచి వదిలినట్లుగానూ. మొత్తం 'బంద' ఒక క్షణంలో సగం పట్లేట్లుగా. 'గారబంద' అన్న తరువాత ఒక అర నిమిషం ఆగి 'మేకలు' అంటున్నాడు. అదో 'మేఖలు' లా వినిపిస్తోంది. రెండు నిమిషాలు ఆగి, మళ్ళీ దగ్గు, వివిధ వివిధ రకాలుగా. రెండు అప్పతులు కాంపౌండ్ గోడలు కలిసేసుకుని ఒకటే అయిపోయి దగ్గుతున్నట్టుగా. ఇంకోసారి, కాలం శిలువని మొయ్యలేక ఎప్పటివో పురాతన మహాభవనాలు శిథిలం అయిపోతూ లోపలి బాధని యిటుకలు యిటుకలుగా అప్పుడూ అప్పుడూ దగ్గుతున్నట్టు. ఆ దగ్గూ యీ గారబంద', యీ 'మేకలు', యివన్నీ చేతులు సగం ఎత్తి, అప్పుడప్పుడు మొత్తం పైకెత్తి, ఆకాశానికి నమస్కారం పెట్టినట్టుగా ఎత్తి అంటున్నాడు. పలికిస్తున్నాడు. సగానికి ఎత్తి కట్టిన మాసిన పంచె, బనియన్‌కీ షర్ట్‌కీ మధ్యగా, కాలర్ జుబ్బా కానిదీ లాల్చీ కానిదీ అయిన పై దుస్తు. మనిషి ఆరోగ్యంగానే కనిపిస్తూ, లావుగా, ఎర్రటి పెంకు ఎండలో మాడిమాడి నలుపయిపోయినట్లుగా ముఖం. బండిగూడు జుత్తు కట్. ముక్కు పెద్దది. వెడల్పుది. కళ్ళు, కళ్ళల్లో ప్రేమా, ద్వేషమూ, అమాయా, కసీ కలిసిపోయి అర్థం లేకుండా అయిపోయిన ఖాళీతనం. ఆ ఖాళీతనం అతని కళ్ళల్లో గాలిబుడగల్లా నాట్యం చేస్తున్నాయి. మొత్తానికి లావుగానే వున్నా, మనిషికి యీ దగ్గు, యీ గారబంధ, యీ మేకలు.

ఆరు రోడ్ల జంక్షన్‌లో ఆ సమయంలో కనీసం మూడు వందల మనుషులూ, అంతకి కొంచం హెచ్చుతగ్గుగా వాహనాలూ, కందిరీగల్లాగా తిరుగుతూ. మెషీన్లు మనుషుల్ని, తరుముతున్నట్లుగా, మనుషులు మెషీన్లలాగా, మొత్తం ఒక హమ్మింగ్ లీహైవ్ గాన్ హే వైర్.

కిళ్లీలు అందుకుంటూ చంటిని అడిగేను 'ఏమిటీ గారబంద విశేషం' అని. అరవయి ఏళ్ళకి పై బడిన కళ్ళల్లో పూసిన పువ్వులు ముదురుతూ వుంటే కిళ్లీల్లో ఏమిటి వేస్తున్నాడో అతనికి తెలియకుండానే కట్టేస్తున్నాడు. సిగరెట్లు ఒకటడిగితే యింకోటి యిచ్చేస్తున్నాడు. రూపాయ కాసుకీ, అర్ధ రూపాయ కాసుకీ భేదం తెలియకుండా పోయింది. అతనికి, నష్టాన్ని కలిగిస్తూ. చంటికి మంచి హేర్ స్టైయిల్ వుండేది ముప్పయి ఏళ్ళ క్రితం. అతనికి కూడా యిప్పుడు దరిదాపు బండి గూడే. పండిపోయి, తెల్లటి సగం బుట్ట.

అన్నాడు: 'యిహక్కడ తక్కువయినట్టు అక్కడెక్కడో గారబంద నించి కూడా దిగిపోతున్నారు బాబూ. బుర్ర ఔటయిపోయింది ఆడికి.'

చంటి మాటలు మూతికి ఒక వైపు నించే వచ్చి మా చెడ్డ సినికల్‌గా వినిపిస్తాయి. అయితే అతను సినిక్ అయిపోడానికి బలమైన కారణాలు వున్నాయి. కాని అదంతా వేరే కథ. అయితే గారబంద ఒక వూరిపేరు గాబోలు.

'ఊరిపేరా?'అని అడిగేను చంటిని.

'ఆ పేరు అలాగే యినిపిస్తదండి.' కొంచం అనుమానంగా అన్నాడు.

తేలలేదు.' మరి మేకలో? '

మేకల గురించి అడిగేను.

"ఆడ్ని చూస్తే తేల్దం లేదా బాబూ. మేకల్ని కాసుకునే వోడిలాగే వున్నాడు.

ఆ మేకలకేటయిందో ఏటో, బుర్ర బిగిలూదీసింది."

మేకల్ని దగ్గరగా ఎప్పుడూ చూసినట్టు జ్ఞాపకం లేదు. ఆవుల్ని.


యీ మధ్యని గేదెల్ని, చూస్తున్నాను గాని.

అతని మేకల కేమయినా, యీ దగ్గెందుకు?

మేకలన్నిటికీ ఏదో జబ్బు వస్తే అవన్నీ ఒకటి ఒకటే చచ్చిపోతే,

ఆ దుఃఖంతో తిండీ తిప్పలూ మానేస్తే, అతనికి యీ దగ్గు గాబోలు, ఇప్పుడీ 'గారబంద' 'మేకలు' మాటలతోనూ, ఆ దగ్గులనూ మాత్రమే అతనికి సమాజంతో సంబంధం, అతనంటూ ఒక మనిషి వున్నాడనీ, అతని ఉనికిని మొత్తం సమాజానికి తెలియజేస్తూ, మొత్తం మానవ చరిత్రకి తెలియజేస్తూ, అవి కూడా లేకపోతే అతని వునికి, అతని వ్యక్తిత్వం అంతా ఒక పెద్ద సున్నా, ఒక మహా శూన్యం. అతనికి సమాజంలో ఏమాత్రం బాగా వున్నా అది కిళ్లీ కొట్టు ముందు నిలబడి విశాల విశ్వం గురించి తలలో ఆలోచనల్ని, మేధాశకలాల్ని నింపుకుంటున్న నాలాంటి వాళ్ళలోనేనా? ఆ క్షణంలో అతనికీ నాకూ మధ్య వున్న ఏ సెల్యూలర్ రిలేషన్ షిప్ నన్ను యిలా ఎక్స్ట్రైట్ చేస్తోంది?

ఎదురుగా బస్సు ఆగింది. సరే, పోదాం. గువ్వలవాని పాలెం వెళ్ళే బస్సు. సరిగ్గా ముప్పయి అయిదు నిమిషాల ప్రయాణం. అక్కడకు వెళ్ళి భగవంతం గారిని కలవాలి. కాగితంమీద ఒక సంతకం పెట్టించాలి. అదీ నేను ఇవాళ చేద్దామనుకున్న పని. ఈ పని నేను మూడు సంవత్సరాల్నుంచి అనుకుంటున్నది. ఈ పని అంతా, అంటే, ఇంటి నుంచి బయులుదేరి ఇంటికి తిరిగి వచ్చేయడానికి, రెండు గంటలవుతుంది. అంతకంటె ఎక్కువ కూడదు.



అదీగాక నాకు ఎండ పడదు. ఎక్కువ కాంతి పడదు. ఈ రెండింటి వలనా నాకు ఏదో అయిపోతుంది. అందుకని తొమ్మిది గంటలకే బయలుదేరి పదకొండు గంటలకి వచ్చేద్దామని. భగవంతంగారితో మహా అయితే పదిహేను నిమిషాలు మాట్లాడొచ్చు. మాట్లాడాలేమో. ఎండగానే వుంది. ఇప్పుడే బస్సులు బాగానే నడుస్తున్నాయి ఈ రూట్‌లో. రైటో అనుకున్నాను.

బస్సెక్కిన ప్రతివారికీ ఏదో పని. ఎక్కడం, టిక్కెట్టు... చిల్లర... సీటు దొరికితే కూచో. లేకపోతే తోలుపటకా పట్టుకుని వెళ్లాడు. బస్సు చప్పుళ్లు చుట్టూ వాసనలు, రోడ్లకి పిచ్చెక్కినట్లుగా ట్రాఫిక్, ఎక్కడో దిగడం, ఎక్కడికో ఒక పని మీద వెళ్లడం.

ఒకతని పక్కకి వెళ్ళి కూచున్నాను. పక్కని కూచున్నతను ఒక బిల్డింగ్ కంట్రాక్టర్‌లా కనిపిస్తున్నాడు. అయితే, 'మీరు బిల్డింగ్ కంట్రాక్టరా' అని అడిగితే, 'కాదండీ నేను లా కాలేజీలో ప్రొఫెసర్ని' అని జవాబిచ్చేలాగున్నాడు. అతి లావుగా, ఒంట్లోని కొవ్వు ముడతలు ముడతలుగా, మిఠాయి పొట్లాలుగా, గుండ్రం గుండ్రంగా, వుండలుగా పొర్లిపొర్లి పొంగుతోంది. ఆయన్ని 'మీరు లా కాలేజీ ప్రొఫెసరా అండీ' అని అడిగేను, వినయంగా, పెద్ద కుతూహలం లేకుండా. ఆయన వెంటనే జవాబు ఇవ్వలేదు. కళ్లు మూసుకునే వున్నాయి. చిరునవ్వు మాత్రం ఒకటి తెగిపడింది. ఆయన మూతి చుట్టూ వున్న కొవ్వులోంచి, నోరు తెరిచారు ఆయన రెండు నిమిషాల తరువాత 'నేను ధ్యానం చేస్తూ వుంటాను. ధ్యానమే ధ్యేయం. నేను న్యాయమూ ఉపదేశించను, భవంతులూ కట్టించను' అన్నారు. అన్న తరువాత, కళ్లు తెరిచి మెడ తిప్పకుండానే ముఖం కాస్త వీలయినంత మట్టుకు వంచి నావేపు చూస్తూ నవ్వేరు. కళ్లు తెరిస్తే అవి పొటలుపాడే గాజు గోళీల్లాగా వున్నాయి.

'నేను ధ్యానం చేస్తూ వుంటాను ఎప్పుడూ. కళ్లు మూసుకునే. కొండలూ సరస్సులూ, సముద్రం, కొబ్బరి చెట్లూ, వెన్నెలా అన్నీ అందమయినవే. అయితే, అవన్నీ నా ఆలోచనల్ని ఒక ఉధృతమైన వెల్లువ వచ్చి వంతెనల్ని వూపేసినట్టుగా ఊపుతాయి. అందమైనవే. ఒప్పుకొంటాను. కాని, మా అందాన్ని మాడుమాడు అని అరుస్తాయి. నా బుర్రలోని మెజ్జని నొక్కుతాయి. నేను కళ్లను మూసుకునే వుంటాను ధ్యానం చేస్తూ వుంటాను. "ఓ కొండా, ఓ వెన్నెల కొబ్బరీ, మీరు నన్ను మిమ్మల్ని చూడమనకండి. మీరు అందంగానే వుంటారు. కాని మీ వెనకన వున్న వాటికి అడ్డం తగులుతూ వుంటారు. కప్పుతూ వుంటారు అంటాను. అయితే, అవి నా మాటల్ని వినవు. ఏ మాటా వినవు. అలా అని వాటిని దూరం చేసుకోకూడదే. వాటికి కోపం తెప్పించ కూడదే. కోపం తెప్పిస్తే ఆ కొండ రంపంలా వున్న ఒక అంచుతో నన్ను కోసేయదా? నడిచి వచ్చి నా చుట్టూ గోడకట్టి నన్ను అణిచివేయదా? ఆ కొబ్బరి వెన్నెల విషపు ద్రావకంగా మారి గొంతు దాకాలేచి నన్ను ముంచెత్తదా? ఆ లక్ష పాదరక్షల సముద్రం తన పద ఘట్టనలతో నా చెవుల్లోని పొరల్ని ఛేదించదా, నన్ను మునగబెట్టి తుడిచేసి ఎగిరించి విసిరి పారేయదా? ఆ పచ్చటి వరిచేలు ఎగిరివచ్చి నన్ను ఊర్చి కుప్పవేయవా? అందుకని, ఒక్కోసారి, ఎప్పుడో, అప్పుడూ అప్పుడూ ఒకసారి కళ్లువిప్పి అంతట్నీ, అంతటి ప్రకృతినీ లోపలికి లాగి ఇముడ్చుకుని మళ్లీ కళ్లు మూసుకుని ధ్యానం చేస్తూ వుంటాను. ధ్యానమే నా ధ్యేయం. అయితే, నేను నిజంగా ఇప్పుడు లా కాలేజీ ప్రొఫెసర్ని కాను. ఒకప్పుడు అవును. ఇప్పుడు కాదు ఇప్పుడు బిల్డింగ్ కంట్రాక్టర్నే" అన్నాడు.

నాకు కుతూహలం పోయింది. నా దగ్గర వున్న ఇరవయి రూపాయిలూ చిల్లరా ఎడమ జేబులో పెట్టేనా, కుడిజేబులో పెట్టేనా, లేక హిప్ పాకెట్‌లో పెట్టేనా, లేక ఇంట్లోనే వుండి పోయింది అని ఒళ్లంతట్నీ మెలికలు తిప్పి వెతుక్కుని, ఆఖరికి ఆ డబ్బు షర్ట్ పాకెట్‌లోనే వుందని తెలుసుకున్నాను. భగవంతంగారిచేత సంతకం పెట్టించుకోవాల్సిన కాగితపు మడతలో. చిల్లర కూడా జేబులో కిందని బరువుగా సెటిల్ అయివుంది. రైటో.

దిగాల్సిన స్టాప్ వచ్చింది. బస్సు కూడా ఇక్కడ కాస్సేపు ఆగి, తిరిగి వెనక్కి వెళ్లిపోతుంది. ఇది టెర్మినస్.


దిగేను, బిల్డింగ్ కంట్రాక్టర్‌గారు దిగకుండా అలాగే కూచుని ధ్యానంచేస్తూ వున్నారు. ఆయన బస్సులోనే తిరిగి వెళ్లిపోతారు గాబోలు ఏ కొబ్బరి కొండల్లోకో ఏ పచ్చటి వెన్నెల చేలల్లోకో, ఏ లోతైన సముద్రపు రహస్య మందిరంలోకో, రైట్ రైట్. లేక, ఏ లాభాల గూభల్లోకో.

దిగి, నడుస్తూ వుంటే, చుట్టూ బారులు బారులుగా ఇళ్లు. ఇళ్లకి చరిత్రలు వుంటాయి. తత్వం వుంటుంది. తిక్కలు వుంటాయి. అస్తిత్వం వుంటుంది. పర్సనాలిటీ వుంటుంది. కొన్ని ఇళ్లు పకపకమని నవ్వుతూ 'ఇప్పుడు కాదు ఇప్పుడు కాదు' అంటున్నట్టుగా వుంటాయి. కొన్ని ఘోరున దుఃఖంతో జుట్టు పీక్కుంటూ అవునవును అంటూ సమాధానపడుతున్నట్లుగా, కోపంగా మూతి బిగించి పటపట్లాడుతున్నట్లుగా, అమాయతో కళ్లని కుంచించి చూపుల్లో కత్తుల కసరత్ చేయిస్తున్నట్లుగా, కరుణతో పొంగుతూ వెడల్పుగా, లోతుగా, నీడల మాయా కదలికలతో, జ్వరంతో వేడిగా పేరుతూ, సరదాగా దసరా బొమ్మల్లాగా, ఏదో రహస్యమయ చరిత్రలోని కోణాల కూడలి లాగా, భారంగా, పొడుగ్గా ఊగుతూ, మెరుపుల వేళ్లాడుతూ, తేలిగ్గా నక్కి, దొంగ మంచు ముఖంతో, పాదరసపు విద్యుత్ అనిశ్చితతో, కలితనపు అమాయకత్వం తెరలతో కప్పబడిన వికటాట్టహాసంలాగా, తల నరుకబడిన కొబ్బరి బొండాం లాగా, అప్పుడే మీసాలు గీసిన వేడి ముఖంలాగా, కటువుగా, ఖంగారుతో, మాసిపోయిన మొన్నలాగా, ఊరించే కౌస్తుభం లాగా, విస్తరించిన సామ్రాజ్యం విరిగి పడుతున్నట్టు, విలాసంగా విసిన క్రర ఊపుతో పడగ ఎత్తి, మాటువేసి, జర్రున నిటారుగా గుణుస్తూ, కుహూ కుహూమంటూ, నిడిగా, కిక్కుర మంటున్నట్టు, అంతా పోతే ఇంతే మిగిలిందన్నట్టుగా, ఆకలితో కుళ్లు కాలవల కుచ్చిళ్లను సర్దుకుంటూ - వుంటాయి కొన్ని, మరికొన్ని, ఇంకొన్ని.

ఒక ఫర్లాంగు నడిస్తే భగవంతంగారి యిల్లు. దోవలో రోడ్డు మీద లారీ తొక్కేస్తే పేగుల్ని మట్టిలో కలిపేసుకుని పడున్న కుక్క.

భగవంతంగారి యిల్లు భోంచేసి బొజ్జని నిమురుకుంటున్నట్లుగా వుంది. శాంతి భద్రతల్ని భంగపరచని రెండు మూడు ఆలోచనల ముక్కలు ఏవో మెదడ్లో ఆటలాడుకుంటున్నట్లుగా మెరుస్తూ

మిగతా 73వ పేజీలో



67వ పేజీ తరువాయి

వుంటే, బొజ్జని యాదాలాపంగా పరధ్యానంలో నిమురుకుంటున్నట్లుగా వుంది. చాలా 'లోతు' వున్న యిల్లు. వరండా విశాలంగా, ఆహ్వానిస్తున్నట్టు కిటికీలు పెద్దవి, గాలిని

యిష్టం వచ్చినట్లు వచ్చినప్పుడు రమ్మని పిలుస్తూ రాండి రాండి అంటూ ముందు తలుపు తెరుచుకుని

'భగవంతంగారూ' అని పిలిచేను, ఆయన్ని బాగా తెలిసేవున్నా, అంతగా స్వతంత్రం తీసుకోడం లేదని తెలియచేస్తూన్న స్వరంతో.

లోపలి లోతులో చీకటి పొంచివున్న ఎలుగు బంటిలా వుంది. మెల్లగా ఏదో గది తలుపు లోపల తెరుచుకుంది. పాదాల యిద్దు చప్పుడు. చీకట్లోంచి తలుపులు తెరుచుకున్నాయి ఒకటి ఒకటిగా. వెలుగు గుప్పుమంది ముందు గదిలో. ఆ వెలుగులో ఆవిడ నిలబడి వుంది. తలుపు దగ్గరికి వచ్చింది.

ఆవిడ కళ్లు! ఆవిడ కళ్లు ఏదో భారంతో దిగజారు తున్నట్లుగా వున్నాయి. ఆవిడ ముఖం అంతా కిందికి దిగజారుతున్నట్టుగా వుంది. అసలు, ఆవిడ పూర్తిగా నేల మీదికి దిగజారి భూమిలోనికి దిగిపోతున్నట్లుగా వుంది.

అడిగాను భగవంతం గారున్నారా అని.

'ఆయన వెళ్లిపోయారు' అంది. ఆవిడ మాటలు ఏదో కోవెలలో గంటలు కొట్టుంటే, కొబ్బరికాయలు ఠపీఠపీమని పగులుతున్నట్లు.

'ఎక్కడికి?'

'ఆయన పోయారు'.

'అదే, ఎక్కడికి? ఎప్పుడు?'

'ఆయన పోయి చాలా సంవత్సరాలయింది' అంది ఆవిడ ముక్తసరిగా, యింకా కాస్త దిగజారుతూ.

'మరి రారా?'

'ఏమో'

'అంటే?'

'మీ గురించి అదుగో ఆ మొక్కల్ని గోలేల్లో పెంచేరు. కేక్టస్ మొక్కలు కాబోలు. అక్కడే, ఆ పక్కనే ఆయన కూచుని మీ కోసం వేచి వుండేవారు. ఎవరో వస్తారూ, ఏదో సంతకం పెట్టాలీ, అని ఆయన ఎన్నాళ్లో గొణుక్కుంటూ వుండేవారు. మీరు పిలవ గానే అనుకున్నాను మీరు వచ్చి వుంటారని. మరెలా యిప్పుడు? ఆయన పోయి చాలా సంవత్సరాలయింది. వస్తారో లేదో తెలీదు... అసలు ఎప్పుడు వెళ్లిపోయారో కూడా స్పష్టంగా, ఖచ్చితంగా తెలియదు. తిరిగి వచ్చినా, మళ్లీ యీ యింటికే వస్తారో, లేక మూడు సంచలపాలెంలో వున్న మరో యింటికో వస్తారో వచ్చినా మిమ్మల్ని కలియగలరో లేదో మీ కాగితం మీద సంతకం పెట్తారో లేదో ఏమీ తెలియదు. ఇంకా ఏవేనా తెలుసుకోదలిస్తే, అదుగో ఎదురుగా ఆ పార్కులో వున్నాడు మావాడు వీరబాహు, వాడ్ని అడగండి' అంది.

అని, సమయం నష్టం చెయ్యకుండా, తిరిగి వెలుగులోంచి చీకట్లోకి వెళ్లిపోయింది. పాదాలూ, మొత్తం వొళ్ళూ మెల్లగా బరువుగా యీడ్చుకుంటూ. తలుపులు లోపల ఠపఠపా అని మూసుకున్నాయి ఎక్కడో, వరసగా.

పార్కులో వీరబాహుని పోల్చడం సులభమే అయింది. అతను ఒక్కడే వున్నాడు, అక్కడ, ఆ సమయంలో. అతను ఏవో శబ్దాలు చేస్తూ కరాటే వొంటిగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ముందుకీ వెనక్కీ హూ హా చేత్తో దేన్నో బద్దలుకొటుతున్నట్లుగా, అమిత ఏకాగ్రతతో, ముందున్న శత్రువు తప్ప మరేదీ ప్రపంచంలో లేదన్నట్లుగా.

## సాహితీలోకం

కవిత్వాన్ని వేల సంవత్సరాల నుండి నిర్వచిస్తూనే వున్నారు. ప్రాచ్య పాశ్చాత్యులు కవిత్వం అంటే...అని చర్చలు చేశారు. గ్రంథాలే రాశారు. అయినా ఆ ప్రశ్న ఎప్పటికీ శేష ప్రశ్న! ఆధునికాంధ్ర కవితా జలధిలో దీపస్తంభం వంటి బాలగంగాధర తిలక్ కవిత్వం అంటే ఏమిటో తన భావాలను వెలిబుచ్చారు. పరిశీలించండి.

"కవిత్వం మనస్సుకీ ఉద్రేకాలకీ సంబంధిం చినది. ఈ మనస్సును ఉద్రేకాల్ని కొలిచే సరైన మానం యిది వరకు రాలేదు. ఇక ముందు రాదు అని చెప్పవచ్చును. అంతవరకూ కవిత్వానికే సరైన నిర్వచనం రాదు. మన లోపల్లోపల జరిగే ఒకానొక అనుభూతి విశిష్టత కవిత్వానికి ఆధారం.

కవిత్వం ఒక బ్రహ్మ పదార్థం లాంటిది. ఏ ఒక్క నిర్వచనానికీ లొంగదు. అన్ని నిర్వచనాలూ దాన్ని స్పృశిస్తాయి. కవిత్వం అందుకే అనుభవైక వేద్యం. కవిత్వం అంటే ఒక విశిష్టానుభూతిని కవి పాఠకుడికి సరఫరా చేసే శక్తి- అక్షరాల కూర్పు అన్నమాట! మాటల్ని యుక్తితో వైచిత్రితో చెప్పాలి."

— ద్వా.నా. శాస్త్రి

అతని దగ్గరగా వెళ్లి నిలబడ్డాను. ఎడం చెయ్యి పేంట్ జేబులోకి తోసి, ఎడం కాలి మీద బరువు మోపి. ఎగ్రెసివ్‌గా మార్చాను నా పోశ్చర్, ధైర్యం వచ్చేటట్లూ, ధైర్యంగా కనపడేటట్లూ దైహిక బలానికీ, హింసకీ దగ్గరగా వచ్చినప్పుడు చేసే అసంకల్ప పోశ్చరల్ వేరియేషన్.

'వీరబాహు గారూ!' అన్నాను నెమ్మదిగా, అభిమానంతో.

అతను చేస్తూవున్న కదలికను పూర్తిచేసి శత్రువుని తుత్తునియలు చేసి, నుదుటికి పట్టిన చెమటని ఒకసారి తుడుచుకుని, దగ్గరకు వచ్చాడు కాళ్ళను వదులుగా కదిలిస్తూ, చాలా యీజీగా. నా వేపు చూశాడు.

అతని కళ్లు బోధిసత్వ అవలోకితేశ్వరుడివి. అతని వొళ్లు హెర్క్యులిస్‌ది.

'నేను—' అని మొదలుపెట్టేను.

అతను కుడి అరచెయ్యితో ఒక ముద్ర పట్టి, 'ఆపండి, వద్దు' అన్నట్లుగా వారించి, 'చూడండీ, మీరు నాకు తెలుసును. మూడేళ్లగా వొస్తానని అను కుంటూ యివాళ ఆఖరికి యీ కబురు. మీ బాధ తెలుస్తూనే వుంది. మరి నా గొడవ వింటారా?' అన్నాడు.

'మీకు గొడవలేమిటి వుంటాయ్' అని అన్నాను అలా అనడంలో అర్థం లేదని తెలిసే. మహా అయితే మస్క్యులర్ డిస్ట్రాఫీ గురించి అనుమానంతో భయ పడుతూ వుండొచ్చు. జీవ కారుణ్యం యీ ప్రపం చంలో ఒక సూత్రం లాగా తీసుకుని జీవితం సాగించ గలమా అనే సందేహంతో సతమతమవుతూ వుండొచ్చు. అంతకంటే వేరే ఏమి గొడవలు వుంటా యతనికి?

అతడు నవ్వేడు, చాలా ఎత్తుమీంచి, చిన్న చూపుగా.

'వినండి. ఆ తరువాత ప్రశ్నలేమైనా అడగండి, అనుమానాలుంటే, సావధానంగా వినండి- మేం నలుగురం. మేం నలుగురుం ఆ యింట్లోంచే వచ్చాం. ఒకతను ముందుగా వచ్చాడు. తరువాత రెండో అతను. మూడో అతను. నాలుగో అతను నేను. వరసగా వచ్చాం. అదే యింట్లోంచి, గేట్లోంచి. నలుగురం. మేం. మేం నలుగురుం దగ్గరయ్యాం. నలుగురం ఒకరి తర్వాత ఒకరు గేట్లోంచి వచ్చి, పై గోడ దగ్గర మేం నలుగురం ఒకరి పక్కన ఒకరు వచ్చి నిలబడ్డాం. వరసగా, అంటే, మొదటతని పక్కకి వచ్చి రెండో అతను నిలబడ్డాడు. రెండో అతని పక్కకి వచ్చి మూడో అతను. తరువాత నాలుగో అతను- నేను - నిలబడ్డాను మూడో అతని పక్కకి వచ్చి- మొత్తం మేం నలుగురం. నలుగురం ఒక వరసలో గోడ పక్క నిలబడ్డాం. పిక్చర్ క్లియర్‌గా వుందాండీ?' అన్నాడు ఆగి.

'పిక్చర్-క్లియర్‌గానే వుంది' అన్నాను. క్లియర్ గానే వున్నా, ఒక అనుమానపు శకలం బద్ధకంగా అడుగున ఎక్కడో కదులుతూ వుంది.

'మేం నలుగురం ఆ యింట్లోంచి అలా వరుసగా వచ్చి నిలబడ్డాం గోడ పక్కన. అప్పట్నుంచీ, ఆ రోజు నుంచీ మేం నలుగురం కలిసి బతుకుతున్నాం. కలిసి జీవితం గడుపుతున్నాం. ఇప్పటిదాకా. మేం నలుగు రం. మేం నలుగురం ఆ నాటి నుంచీ మా జీవితాన్ని కలిపి గడుపుతున్నాం ఆ గోడ పక్కగా. పిక్చర్ యిప్పటివరకూ గజిబిజి లేకుండా క్లియర్‌గా వుందాండీ" అని మళ్లీ అన్నాడు బతిమాలుతున్న ట్లుగా. ఏవేనా సందేహాలు పొడచూపుతున్నాయా అని అనుమానంగా అడుగుతున్నట్లుగా.

'మీరు ముందుకు ప్రొసీడ్ అవండి. పిక్చరంతా

క్రిస్టల్ క్లియర్‌గా వుండి పజిల్లాగా మెరుస్తోంది' అన్నాను అతనికి ధైర్యం యిస్తూ.

ఒక మొగ్గ పువ్వులాగా నాటకీయ సంఘటన లాగా విడబోతోందన్నట్లుగా అతని కళ్ళల్లోని కదలిక తెలియజేసింది. నేను నా కనుబొమ్మలతోనే అతన్ని ప్రోత్సహించేను. 'నా చెవ్వులు రెండూ నీవే' అన్నట్లు ఎగరేసి మళ్ళ కిందికి దించుతూ.

'మా జీవితం శాంతివంతంగా, గులేబకావళిలాగా గడిచిపోతూ వుంది. అలల్లేని తటాకం లాగా, విస్ఫోటం లేని అగ్నిపర్వతంలాగా, ఉత్పాత రహితంగా, అప్పుడు, అప్పుడొకవాడు - యింకో అతను, ఒక అయిదో అతను కూడా వచ్చి మాతో కలవబోయాడు.'

అతని స్వరంలో మార్పు. కాఫ్కా ఉచ్ఛస్వరంలోకి మెల్లగా మారుతోంది, వర్మగర్భంగా కూడా వుంటూ.

తిరిగి సాగించేడు: అతను, ఆ అయిదో అతను కూడా ఆ.యింట్లోంచే, ఆ గేటులోంచే వచ్చి ఆ గోడ దగ్గరకే వచ్చి మేం నలుగురం నిలబడ్డ దగ్గరికి వచ్చి మాతో కలవబోయేడు. మాకు అది యిష్టం లేదు. అతను మాతో కలియడం మాకేమీ హానికరం కాదు, కాని అలా అతను మా నలుగురితోనూ కలవడానికి రావడం మాకు యిష్టం లేదు. మాకు గొప్ప చికాకు కలిగించే కలయిక అది. ఆ చికాకు పెట్టడమే మాకు హానికరం. మాతో మాట్లాడతానంటాడు. మా నేవు నూస్తాడు. మాతో కలిసి నవ్వబోతాడు. అతనంటే మాకు చికాకు. అతను మా మధ్యకి రావడం మాలో జొరబడినట్లు అనిపిస్తుంది. అలా జొరబడిపోవడమే మాకు చికాకు కల్పిస్తుంది. మాకు వేరే హాని ఏమీ కలుగదు. మళ్ళీ చెప్తున్నాను. అయితే మాకు యిష్టం లేదు. మా నలుగురికీ యిష్టం లేనప్పుడు మాతో మా పక్కనే ఎందుకు నిలబడ్డం అతను? మాకు అతనెవరో తెలియదు, మరి మాతో ఎందుకు కలియడానికి ప్రయత్నం? ఆఫ్‌కోర్స్, మేం నలుగురం కూడా మొదట్లో ఒకరికొకరు తెలియదు. ఈ నాటికి కూడా మా నలుగురికీ ఒకరికొకరు తెలియదనే కాస్త దృఢంగా చెప్పగలం. అయితే జాగ్రత్తగా వినండి.

మేం నలుగురం కలిసి భరించగలదీ, మా నలుగురికీ కలిసి సాధ్యమైనదీ, ఈ అయిదో అతను కూడా కలిస్తే మేం అయిదుగురం కలిసి భరించలేం, ఐదుగురికీ కలిసి సాధ్యం అవదు. మొత్తానికి ఏది ఏమయినా, మేం నలుగురం. మాకు అయిదో వాడెందుకూ, చెప్పండి. మాకు ఇంకొకడూ, ఐదవవాడూ అక్కర్లేదు. మా కొద్దు, మా కవసరం లేదు. మాకిష్టం లేదు. ఐదో వాడు మా కెందుకండీ, మా నలుగురికీ? ఇహ పోతే, ఇలా అయిదు మంది కలిసి వుండడంలో అర్థమేమిటి! అర్థం లేనిది. అసలు మేం నలుగురం కలిసి వుండడంలోనే ఏమీ అర్థం లేదు. మే నలుగురం కలిసి వున్నాం. గోడపక్క నరసగా కలిసి వుంటాం. మాకు ఐదుగురు కలిసిన కాంబినేషన్ వద్దు. మేం నలుగురం ఇలా కలిసి వున్నప్పుడు, ఇంకో అయిదో అతను వచ్చి కలిస్తే, మా అనుభవాలు వేరేగా వుండే పాసిబిలిటీ వుండొచ్చు. కాని మా కొద్దు. మా కిష్టం లేదు. అంతే. అయితే ఇప్పుడొచ్చిన ఉల్కాపాతం ఏమిటంటే, ఇప్పుడు పేలబోయే అగ్నిపర్వతం ఏమిటంటే, ఇప్పుడు నిశ్చల తటాకంలో పడబోయే బండరాయి ఏమిటంటే, అసలు ప్రశ్న ఏమిటంటే, ఇన్‌షార్ట్ మా గొడవ ఏమిటంటే - యిదంతా అతనితో ఎలా చెప్పడం, ఎలా బోధపరచడం? ఏవైనా సుదీర్ఘమైన వివరణలూ,

## సాహితీ లోకం

సాహిత్యం గురించి లాక్షణికులు చెప్పింది మరీ శాస్త్రీయంగా వుంటుంది. అలా కాకుండా కవులు చెప్తే మనోహరంగా ఆలోచనాత్మకంగా వుంటుంది-అనడానికి కొన్ని ఉదాహరణలు-

"కొన్ని శబ్దాలు శిరీష సుకుమారాలు. కొన్ని శబ్దాలు వజ్ర కఠోరాలు. కొన్ని శబ్దాలు తరంగాలవలె పైకి లేస్తాయి. కొన్ని శబ్దాలు కురంగాలవలె ముందుకు దూకుతాయి. కిలకిల నవ్వే శబ్దాలు కొన్ని, తళతళ మెరిసే శబ్దాలు కొన్ని, మిసమిస లాడేవి కొన్ని-గుసగుసలాడేవి మరి కొన్ని" - కరుణశ్రీ.

"ప్రతివాడూ కొత్త మార్గం తొక్కాలన్న వాదాన్ని నేను అంగీకరించను. అలాగైతే ఊరంతా దారుల మయం అవుతుంది. మరి ఇళ్ళెక్కడ? కేవలం సొంత దారికోసమని వున్న దారిని కాదని డొంకతిరుగు దారి నిర్మించుకోవడం ఏమాత్రం సరికాదు" - దాశరథి

"మంచి రచన బాగా తోంచేసినట్లుండాలి. కొంచెం బాధపడాలి.. చింపుకున్నట్లుండాలి. మనిష్కి జ్వరం రావాలి. ఒళ్ళు తిరగాలి. ఈబాధలోంచి తేరుకొని బాగుపడాలి"- ఆరుద్ర

— ద్వా.నా. శాస్త్రి

విశదీకరణలూ, సంజాయిషీలూ ఇవ్వడం మొదలుపెడితే, ఆ వివరణలూ విశదీకరణలూ ఇచ్చే ప్రాసెస్ ద్వారా, అతను ఆ అయిదో అతను మాతో మెల్లగా, క్రమంగా మాకు తెలియకుండానే, మాతో కలిసిపోవచ్చు. మాలో ఇమిడి పోవచ్చు. మాకు తెలిసీ తెలియకుండానే, అతన్ని మా బృందంలో కలిపేసుకుందికి ఒప్పేసుకున్నట్టు కాదా, అలా అని అనిపించుకోదా! కాబట్టి, మేం నలుగురం ఏ సంజాయిషీ ఇవ్వం. నో వివరణ. అతన్ని ఒప్పుకోం. ఏమయినా సరే. అతను, ఆ అయిదో అతను, ఎంత బుంగమూతి పెట్టినా, మేం నలుగురం అతన్ని అవతలికి తోసేస్తూ వుంటాం మా మోచేతుల్లో మా మోకాళ్లలో ముణుకులతో గోళ్ళతో చీలమండల్తో, కాని ఎంత మేం నలుగురం అతన్ని తోసేసినా, తోసేస్తూనే వున్నా, అతను ఆ అయిదో అతను, మళ్ళీ మళ్ళీ వచ్చేస్తూ వుంటారు మా దగ్గరికి, గోడపక్క మా నరసలోకి, బుంగమూతితో అదండీ..."

దీర్ఘమైన నిశ్వాసం, ఉపద్రవం త్వరలో తెలియకుండా వచ్చేస్తోంది అని సూచించే కాఫ్కా యొక్క అలనోక స్వరం, ఒళ్ళంతా గగుర్పాటుతో, ఆగేడు అతను, అలమీద అలసట తీర్చుకోటానికి అరక్షణం వాలి ఆగే పక్షిలాగా.

అవును, కలిసి వుండడం ఎందుకో తెలియదు. కష్టం. అందులో నలుగురు. ఒక 'నేను'కి ఒక 'నువ్వు', రెండు 'అతను'లూ. ఒక 'నువ్వు'కి ఒక 'నేనూ' రెండు అతనులూ నలుగురి నువ్వూ అతన్లకి ముగ్గురు 'నేను' లూ ఒక 'నువ్వూ' కాబోలు, బుర్ర వంచుకుని లెక్కలేసుకుంటూ పోతే. నువ్వూ అతనూ అంటూ లేకపోతే నేనుకి అర్థం వుందా? అసలు అప్పుడే అర్థం వుందేమో? అర్థం లేకపోతే నేను ఏం కావాలి? నువ్వూ, అతనూ వుంటేనే గాబోలు, మనకి యింకెవరూ అక్కర్లేదు. భగవంతంగారూ, ఈ అయిదో అతన్లాగా కనిపిస్తున్నాడే. అయిదో భగవంతవు ఆయన. సంతకం పెట్టించుకుందామని వస్తే ఇంత గొడవా? వీరబాహుగారి గొడవతో నా గొడవని కూడా కలిపేశానో ఏమిటో, నీరూ వుప్పులాగా? ఇంత గొడవా? అసలు తీరా చూసి, పేరీజులు వేసుకుని, లెక్క తెముల్చుకుని చివరకు సంతకం పెట్టించుకుందామని బస్సు కంపుల్ని రుమాలుతో చంపుకుంటూ వస్తే, ఇంత గొడవా? ఇంత అగ్ని పర్వతపులావా ఉత్పాతమా? ఇప్పుడీ ఆయిదో వాడా, బుంగమూతితో? మనిషికి ఇంకో మనిషి కావాలా? నిజంగా అక్కర్లేదు గాబోలు. కాని, భయం అంటూ లేకపోతే. ఎంత ఇష్టం లేకపోయినా, ఎంత తోసేసినా మనలోకి తోసుకొచ్చేస్తూ వుంటాడు. తన వునికితో మన భయం నిర్మూలింపబడుతుందని ఎక్కడో లోలోపల అనిపిస్తూ వుండేటట్లుగా, మనలో గొణుగుతూ, మనలో సణుగుతూ, మనలో బుంగమూతి కింకతనంతో, మనకి నిజంగా అక్కర్లేకపోయినా. వస్తే మనకి వద్దు. సామ్మంటే అతనికి బుంగ కింక. మాంఛి గొడవే, వీరబాహుగారికీ, అతని బోధిసత్వ కాఫ్కారంగు కళ్ళకీ, హెర్క్యులిస్ కండల పొంగుల అంగబంగారానికీ.

'మనం ఇందులోకి జొరబడకూడదు' అని చాలా సింపుల్‌గా నిశ్చయం చేసుకుని, "రైతో బాస్, బైబై బాస్, సో లాంగ్ బాస్, సీ యూ సూన్ బాస్," అని యాజీగా అంటూ పార్కులోంచి వెనకనడక నడుచుకుంటూ వచ్చేశాను.

ఎండెక్కిపోయింది బాగా. వేడి కణాలు గాలిలో మృత్యు నృత్యం చేస్తున్నాయి. వేడిగాలి బుర్రని అదృశ్య కంకణాల్తో మొత్తుతూ, లోహగిట్టల పద

ఘట్టవంతో పారేస్తూంది. ఉక్కగాలి వొళ్లుని ఉడికిస్తోంది. లేక తెలుపు ఆవిరికి రక్తనాళాలు ఉబ్బుతున్నాయి. తలలో మరుగుజ్జ శత్రువులు ఎవరో డిటోనేటర్లు పెడితే వరసగా వరాల పొడుగునా పేలుస్తున్నారు. విర్రరమకున్న కాల పరిధి దాటిపోతూంది. తిరుగు ప్రయాణం కట్టాలి.

వెనక్కి చూస్తే, వీరబాహుగారు ఒక్కసారి కోతి లాఘవంతో, ఒకసారి ఏనుగు గంభీరపు అనివార్యతతో, మరోసారి ఖడ్గమృగపు భీభత్స వేగంతో దూకుడుతో, ముళ్లపంది ముకులింపుతో, హే, హో శబ్దాల బెదిరింపుల ఆర్భాటంతో అటూ ఇటూ వ్యూహో లలాగా నిలబడిన శత్రుదరాల్ని బద్దలు కొట్టి పోగులు పెడుతూ, విక్రమగతాయుజ్ఞం చేస్తూవుంటే, అవూపుకీ, ఆ మెరుపు కదలికలకీ, ఒక కొత్త ప్రపంచం గాలిగర్భంలోని శిశువులాగా కదులుతోంది ఇంకో కొంతలో.

చెట్టునీడలో నిలబడ్డాను. బస్సు కోసం కళ్ళ మీద ఛాయగాకుడి చెయ్యి అడ్డు పెట్టుకుని కళ్ళు చికిలించి వీక్షణ.

ధూళి దుప్పటి వొంటి చుట్టూ వెనక వించి కప్పకుంటూ బస్సు. నన్ను ఇంటికి తిరిగి తీసుకు వెళ్ళే నంబరుది. బస్సు కూడా అదే. ఎందుకంటే, బస్సు ఆగగానే నేను చూసింది లాభాల గుబ్రలాయుడు గారినే. ఆ సీటులోనే అలాగే కళ్లు మూసుకుని ధ్యానం చేస్తూ కూచుని వున్నారు. తొందరగా ఎక్కి, ఆయన పక్కనే మళ్ళీ కూచున్నాను, తప్పలేదు. బస్సు కదిలింది. మెడ ఆయనికి సాధ్యమైనంత వరకూ నావేపు కొన్ని డిగ్రీలు తిప్పి, కళ్ళు తెరిచి, వల్లకళ్ల గోళీలతో, పాట చరణం ఒకటి పాడించి, నవ్వేరు ఆయన, సకలప్రాపంచిక, ప్రాకృతిక జ్ఞానమూ లోపల పూర్తిగా యిమిడిపోయి జీర్ణమయిపోగా ఒకసహజంగా వచ్చిన త్రేమపులాగా.

అలా చిరునవ్వు కూడా పాడి, అన్నారు: "నేనలా ధ్యానం ఎందుకు చేస్తూ వుంటానో చెప్పగలరా?'

అది నాకొక చిన్న పరీక్ష. తెలిసిపోయింది.

అనుకున్నాను. నాకు తెలియదు. తెలుసుకోవాలని కూడా లేదు. అసలు బస్సులో ఈయన పక్కన కూచుందామని అనుకోలేదు. తప్పలేదు. కాని ఈయన నన్ను బలవంతం చేస్తున్నాడు. బుర్ర అడ్డంగా వూపేస్తే సరి, సరిపోతుంది జవాబుగా, అంతా సజావు అయిపోతుంది.

కాని, ఆ క్షణంలో బుర్ర అడ్డంగా వూపలేకపోయాను. అతనుమళ్లీ ఒక చిరునవ్వు అతని మూతి చుట్టూ పేరుకున్న కొవ్వులోంచి పీకేడు. పీకి, తల కాస్త కిందికి వంచి, మొదలు పెట్టేడు,నా బుర్ర అడ్డంగా వూపడం, వూపకపోవడం అంత ముఖ్యంగాకాదన్నట్టుగా. బస్సు భారంగా కదుల్తోంది.

"మన చుట్టూవున్న ప్రపంచం. అందులో వున్న స్థలి, వస్తు, గృహ, వాహన, తినుబండార, జనాహారీ సామాగ్రి? ఉన్ని, జవులి సామాగ్రి, అంతా మనలో



కొంతమందికి చాలా మందికి, బహుశా అందరికీ- స్థిరంగా, వాటి సహజగుణాల మేరకి కదులుతూనో, కదల కుండానో, అతి స్వల్ప కదలికలతోనో, బలంగా వొత్తిడితో, కొంతలంతో బరువుతో కాలంలో వాటి భౌతిక నియమానుసారంగా వుంటూ, వాటి జీవితాల్ని వాటి ఉనికితో గడుపుకుంటూ, అంతా అలా ఆదినించి తుది దాకా నిశ్చితత్వంలో బంధింపబడినట్టుగా కనిపిస్తుంది. అనిపిస్తుంది. ఏ సందేహమూ లేకుండా మరి, నాలాంటి వాళ్లకు, మాత్రం కొందరే, అతికొందరే, గట్టుమీద పెట్టిన గుండు చెంబు సహితం చుట్టూ వున్న గాలిలోకి కరుగుతున్న మంచులాగా జారిపోతూ వున్నట్టు, జరిగిపోతూ వున్నట్టు, జారి జరిగి చెదిరిపోతూ వున్నట్టుగా అనిపిస్తుంది. గుండు చెంబు గుండు చెంబుతనం లోకీ, కుర్ర చెక్క కుర్ర చెక్కతనంలోకీ, గుర్రం గిట్టలు కాకుండా గుర్రం గిట్టలతనం లోకీ, మొత్తం అంతా మొత్తం తనలోకీ.'' మధ్యలో ఆపి నావేపు గోళీకళ్ల చరణపు ఇంకో ముక్క ఒకటి విసిరారు. ఆయన్ని ఫాలో అవుతున్నానో లేదో తెలుసుకుందామన్నట్టు.

నేను మాట్లాడలేదు.

ఆయన చెప్పకుపోయారు: "అలా ఎందుకు అవుతుందో చెప్పగలరా? మిమ్మల్ని చూస్తుంటే మీరు చెప్పగలరని అనిపిస్తుంది.

ఆయన కళ్లపాట గోళీలుచప్పుడు చేసుకుంటూ నా ఒళ్లంతటి మీద దొర్లేయి.

తెలియదా? అయితే ఇంకా వినండి. ఉత్తనే వినండి. నేను చాలా చిన్నవాణ్ణే అప్పుడు. శిశువునే అనుకొండి. ఒకమధ్యాహ్నం చాలా గాఢమైన కునుకుతీసి లేచాను. ఒక భోషాణం పెట్టె పక్కనున్న బొంతమీద పడుకున్న నేను. నాకేమీ బోధపడలేదు. బతికే వున్నానో లేదో కూడా స్పష్టంగా తెలియకుండా వుంది. ఆ సమయంలో , నసారాలో కూచున్న మా అమ్మ మండువాలో కూచున్న ఇకో ఆడమనిషిని ఒక ప్రశ్న వేసింది "కొండమ్మా, ఏం చేస్తున్నావ్ తల్లీ?"అని. ప్రశ్న అతి అలవోక స్వరంలో వుంది. మండువాలో

కూచున్న కొండమ్మ తల్లి జవాబు ఇచ్చింది.'ఏమీ లేదు, పెసలు అరబెడుతున్నాను'అని. వాళ్లిద్దరూ అతి కేజువల్‌గానూ, కాస్త అస్పష్టంగానూ మాట్లాడేరు, కొండమ్మకి మా అమ్మ ఆ ప్రశ్న వేస్తుందని, మా అమ్మకి కొండమ్మ ఆ జవాబు ఇస్తుందని ముందే తెలుసునన్నట్టుగా...అదండీ దెబ్బ. అప్పట్నుంచీ, అంటే ఆ శైశవావస్థనుంచి నాకు గుర్రాలు గుర్రాలు కాకుండా పోయాయి. పిత్త పరిగలు పిత్త పరిగలు కాకుండా పోయాయి. ఏనుగు దంతాలూ, గడియారపుముళ్ళూ, పావురు కప్పలూ, దొమ్మరి గుడిశలూ, సైకిలు సంపూలూ,సామినరీ వోట్లూ కడియాలూ, పొంజేబులూ, ఊతప్పాలూ, పక్షుల అక్షౌహిణులూ, గునపాలూ, గసగసాలూ- అవి అవి కాకుండా పోయాయి.

నా వేపు మళ్లీ గోళీల రాగమాలికని ప్రసారం చేశారు.

నేను మాట్లాడాలి. కుడిచెయ్యి హిప్ పాకెట్‌లో పెట్టి, దేన్నో వెతుకుతున్నట్టుగా కదిలించేను. నేను సలు దేనికోసమూ వెతకడం లేదు. ఆ కదలికతో నా రూపాన్ని, నా పోశ్చర్‌ని, కొంతేనా మారిస్తే, నాకు ఆయన చెప్పే దానిలో యింటరెస్ట్ వుందని సూచించ గలనని.

అలా హిప్ పాకెట్లో వెతకడం ద్వారా నా రూపాన్ని కాస్త మార్చగలిగేను అని అనుకుని, అన్నాను:

'ఇది చాలా ఆశ్చర్యకరమైన సంఘటనే. నాకు దీని తలాతోకా కనిపించడం లేదు. అయోమయంగానే వుంది. ఏదో అంతుపట్టని మర్మం వుంది. కొండంత కుంభకోణం వుంది. కారణం ఏమిటో స్పష్టంగా తెలియడం లేదుగాని, ఈ విషయం అంతా యిప్పటికి వ్వడు నాకోసం సృష్టించారేమో అనిపిస్తుంది.'

అని, నా కళ్లు మూసుకున్నాను. పైన ఎడతెరిపిగా ప్రవాహంగా కురుస్తున్న ఎండని కళ్ల రెప్పల్తో మూసేయడానికి విఫలయత్నం చేస్తూ.

ఆయన నా మాటలు విని, విననట్టుగా కాస్త జ్ఞాన కాల భారంతో వాలుక తడబడుతున్నట్టుగా మళ్లీ మొదలుపెట్టేడు:


'నిట్టనిటారుగా నిలబడి సహజంగా అడుగులు వేసుకుంటూ నడవలేకుండా వున్నానని సిగ్గుపడ్డం ఎందుకండీ నేను? నడుస్తూ వుంటే, రాజవీథుల్లో గానీ యిరుకుబొక్కా సందుల్లోగానీ నడుస్తూ వుంటే, కిక్కిరిసి వున్న ప్రజల పక్కగా, మధ్యగా నడుస్తూ వాళ్ల దేహాల్నిగానీ, వాళ్ల దుస్తుల్నిగానీ, వాళ్ల రెపరెప రపరప చప్పుళ్లుచేసే దుస్తుల పరిరంభంగానీ నా వొంటికి మనసుకి తగలకుండా, నాకు వాళ్ళ, వాటి, వునికి కూడా ఏ నాలుగో డైమన్షన్‌లోనో తప్ప తెలియ కుండా నడుస్తూ, కాస్త భూమికి ఎత్తుగానే నడుస్తూ పోతున్నానని సిగ్గూ, భయం, ఆశ్చర్యం, లజ్జా ఎందు కండీ నాకు? భీతీ, విస్మయో ఎందుకండీ? అయితే, అప్పుడూ అప్పుడూ యిళ్ల పక్కనించి వెళుతున్నప్పుడు

నేను ఒక నీడలాగా, ఒక బాహ్యరేఖలాగా, ఒక సీతాకోకచిలకలాగ మాత్రమే అక్కడా అక్కడా వాలుతూ వెళ్లిపోతున్నానేమో అని ఒక చేదైన వ్యాఖ్య, ఒక లోతైన విమర్శ, ఒక నిశితమైన ఆరోపణ నామీద నేనే చేసుకుంటాను. అందుకని, ఈ బస్సు. ఈ బస్సులోనే, వుదయం ఆరునించి, అంటే బస్సులు రోడ్లమీదికి వచ్చినప్పట్నుంచీ తిరిగి గరాజ్‌లోకి వెళ్లిపోయే దాకా కూచుని, ఈ సీట్లోనే కూచుని ప్రయాణం చేస్తూ వుండటానికి. కొండలూ, కొబ్బరి చెట్లూ ఎగిరెగిరి వచ్చి నన్ను గుద్దీకుండా వుండటానికి. కళ్లు మూసుకుని ధ్యానం చేస్తూ వుంటూ, అన్నిట్నీ అంతట్నీ కళ్ల గవాక్షాల కవతల వుంచుతూ...

నిశ్చయానికొచ్చేను, ఆయన చెప్పినది విన్న తరువాత, నాలోని అంతర్యాత్ర కూడా కుదుటబడి ఒక లైనులో ప్రయాణం చెయ్యడం మొదలుపెట్టాక. అదే చెప్పేను ఆయనతో యిలా: 'చూడండి, వసారాలో కూచున్న కొండమ్మ తల్లికీ మండువాలో కూచున్న మీ అమ్మగారికీ మధ్య జరిగిన సంభాషణలో ఏమీ కొత్తదనమూ, ఆశ్చర్యం కలిగించేదీ లేదు. ఆ వృత్తాంతంలో చాలా సాధారణత్వం వుంది. ఎన్నిసార్లో విన్నాను. కన్నాను అటువంటి సంఘటనల్ని, అటువంటి కథల్ని, కొన్నిట్లో నేనుకూడా పాల్గొన్నాను. అంతా అతి సాధారణం, అతి సామాన్యం, మనం వూపిరి పీల్చుకుని వదిలేయడం లాంటిది. చలికాలంలో భోషాణం గదిలో పడుకొని అక్కడే లేచి అటువంటి కొండమ్మతల్లి యిచ్చిన జవాబు వినడం, అమ్మవేసిన ప్రశ్న వినడం ఏదో కొత్త విషయం అనుకుంటున్నారా? నేను మీలాగే అదే శైశవావస్థలో భోషాణం గదిలో ట్రంకు పెట్టెల పక్కన మెత్తటి బొంతమీద కునుకుతీసి లేచివుంటే ఆ ప్రశ్నే నేను కూడా వేసి వుందును. ఆ జవాబే నేను కూడా యిచ్చి వుందును. మొత్తం సంభాషణ అంతా కూడా నేనే వినివుందును. అదే ప్రశ్న, అదే జవాబు, అదే బొంతా భోషాణమూనూ. ఇందులో అమోఘమైనది ఏమీ లేదు. అంతా కామన్, డెడ్ కామన్. చచ్చినంత మామూలుతనం వుంది యిందులో. ఇంకా క్రిస్టల్ క్లియర్‌గా చెప్పాలంటే, యిందులో మామూలుతనం ఎంతగా వుందంటే, ఎవ్వరినేనా ఉక్కిరిబిక్కిరి చేసి ఊపిర్ని లాగేసి ఊరవతలికి విసిరేసేటంతగా."

నా మాటలు ఆయనలో చాలా అద్భుతమైన మార్పు తెచ్చాయి. కళ్లు బాగా తెరిచారాయన. ఈసారి ఆయన కళ్లు తెరిచినప్పుడు, వాటిలో పావురాలు రంగు గోళీలు స్వల్ప వ్యవధి లలిత సంగీతపు ఫలకీలు కాకుండా, హంసధ్వని రాగంలో కలిసిన హిందోళ రాగ ఖండాలూ సంగతులూ స్పష్టంగా దీర్ఘంగా వెండి నీరులాగా పారుతున్నాయి శబ్ద సరోవరంలో అంచుల దగ్గర పిల్ల అలల్లాగా.

ఆయన వొళ్లంతా పేరుకునిపోయిన కొవ్వు నిప్పసెగకీ మంట వేడికీ కరిగి కరిగి చతికిలపడిపోయిన మైనంలా ఆయన చుట్టూ ముద్దలు ముద్దలుగా పడి



పోతూవుంటే, ఆయన దృఢమైన అస్థి నిర్మాణం అతి స్ఫుటంగా అత్యంత సుందరమైన ప్రమాణాలలో కనిపిస్తోంది.

ఆయన నిట్టూర్పొకటి చాలా తేలిగ్గా విడిచారు. ఏ అడ్డుకున్న కొండో నడుం వంచి సలాంకొట్టి తన గుండెల్ని చీల్చుకుని ద్వారంచేసి రండి రండహో అని దోవయిచ్చి ఆహ్వానించినట్లు నిట్టూర్చేరు. ఎంతో హాయిగా, ఒకవేపే పక్కమీద మూడు సంవత్సరాలు పడుకున్న తరువాత, రెండోవేపు తిరిగి పడుకోడానికి ఉపక్రమించినప్పుడు సహజంగా ఎంతో సంతోషంతో ఎంతో సుఖంగా తేలిగ్గా నిట్టూరుస్తామో అలాగా.

నిట్టూర్చి అన్నారు: 'మీరు నా భారాన్ని అవలీలగా దించేశారు. చూడండి. మీ టీ షర్టు ఎంత బాగుందో. ఎంతమంచి టెక్చర్! ఎంత మంచి ఖలర్! గోళీసోడా కొట్టినప్పుడు ఖయ్యిమంటూ మొదలుపెట్టి కీచుమంటూ దిగిన శబ్దపు ఖలరుందే, ఆ ఖలరండీ మీ టీ షర్టు. మీ పంట్లాం కూడా ఖల్లీ ఖలరండీ, మీ ముఖం కూడా. బాగా మరగబెట్టిన గేదె పాలూ, అప్పుడే దింపిన పుట్టతేనే కలిపిన ఖలరూ, వర్చస్సూ. నావద్ద ప్రస్తుతం మూడు ప్రాజెక్టులున్నాయి. ఒక ఆరంతస్తుల సెంట్ హౌస్‌తో సహా భవంతీ, ఐదంతస్తుల దొకటీ, ఒక ఫోర్‌స్టార్ హోటలూ, యింకా చిల్లరవి. చాలా కాలంగా కోల్డ్ స్టోరేజిలో వున్నాయి. మీరు పెట్టిన భిక్ష. మీకు కావాలంటే ఒక ఫ్లోరు ఫ్లోరంతా వదిలేస్తాను. మరి నాకు ఆలస్యం అయిపోతోంది. దిగిపోతాను. గుంటూరు కూలీలూ, కాకినాడ యింజినీర్లూ నాకోసం నాలుగేళ్లనించీ కాచుక్కూచున్నారు. మరి నాకు బస్సు ప్రయాణాలక్కర్లేదు. డిల్లీలో కాన్స్టిట్యూషన్‌లా మీద సెమినార్ కూడా వుంది. నా పేరు వరదరాజులు. నా కార్డు యిదిగో తీసుకోండి. మళ్లీ కలుద్దాం.'

బస్సు ద్వారం దాకా క్లార్క్ గేబుల్‌లాగా నడిచి, అతి లాఘవంగా, పాదాల్లో స్ప్రింగులున్నట్లు బస్సు ఆగకుండానే, చాలా స్టైలిష్‌గా గెంతేరు, వెనకనే ఎగురుతూ వస్తూన్న ధూళికంబళీ మడతల్లో కలిసిపోతూ.

బస్సు భారం తగ్గి, అతివేగంగా పోవడం మొదలుపెట్టింది.

ఆరు రోడ్ల జంక్షన్ దగ్గర దిగేటప్పటికి పదకొండూ పది అయింది. దిగి, నేరుగా చంటి కిళ్లీకొట్టు దగ్గరికి చేరేను. మళ్లీ రెండు రత్నా జర్దాకి ఆర్డరిచ్చాను. ఆకులుకి సున్నం రాస్తూ, మూతికి ఒక పక్కనించి పెదవులు కొరికెయ్యగా మిగిలిన మాటలు నొదులుతున్నాడు, పాత సంభాషణని సాడిగిస్తూ చంటి.

"గారబండోడు యిక్కడే కుదిరీసుకుందామని అనుకున్నాడు బాబు. ఆడికి మరో మాట లేదు, ఆ మేకలే. పోస్లే అని ఓ కరీన్ బీడీ యిచ్చాను. కాల్చుకోరా అని. అలిగిచ్చేసిని, బీడీమీద బీడీ అరకట్ట నాగేసేడు బాబు. అరగంట్లోనే. అ అ, యిదేటి బేరమ్బాబూ అని ఒక్కటుచ్చుకున్నానండి నమ్మకంగ. లగుచ్చుకున్నాడు సేతులెత్తుకుని. బాబూ దేసెం మీద ఈ పిచ్చోళ్లేటిలదిగబడిపోనారు?'

చంటిని ఏమీ అనలేం. ఎవర్నీ ఏమీ అనలేం.

నమ్మండి. నేను గారబంధ ఆయన మొత్తం బాధ్యత అంతా నా భుజాలమీద తీసుకున్నాను. గుండెల్నిండా నింపుకున్నాను. పెద్ద థియరీలు నాకు చెప్పకండి. అతనే నాకు అంతరాత్మ. నా వెనక నిలబడి, దగ్గుతూ చేతులు సగం ఎత్తి ఏవో అదృశ్య జీవ కోటికి దండాలు పెడుతూ నాకు నా అంధకార ప్రపంచంలో అప్పుడూ అప్పుడూ దిక్కులు చూపిస్తూ, ప్రపంచ వ్యాపారాల్లో అట్టడుగున రహస్యంగా భయంకరంగా మెదిలే సెమసర్పాల్నించి నన్ను వారిస్తూ కాపాడుతూ వుంటాడని నిజంగా అనుకుంటూంటాను. అతని బాధ్యత మోస్తూన్న నేను అప్పట్నుంచి యిప్పటికీ యింత తేలిగ్గా దిగులుగా కనిపిస్తున్నానంటే, గారబంద ఆయనే కారణం. నిజం చెప్తున్నాను నమ్మండి. కాని అదంతా వేరే కథ. అది వేరే కథ.

ఎండ బుర్రమీద కుండపోతగా పడి తుళ్లుతోంది. గాలినిండా మండుతున్న కాంతి. తారురోడ్డు కరిగి జోళ్ల అడుగు భాగాల్ని ప్లప్ ప్లప్‌మని దిగలాగుతూ వుంటే, ఆ ఎండ కమ్చీల్తో కొట్టినట్టు నన్ను తరుముతూంటే దరిదాపు పరుగులాగే నడిచి, పువ్వులు ముదురుతూ వున్న కళ్లతో కట్టేసిన గోపాల్ జర్దా కిళ్లీల్ని జేబులో తడుముకుంటూ, యింటికి చేరేను.

టూకీగా చెప్పేస్తానింక. ఇంటికి రాగానే విన్న కబురు ఏమిటంటే: భగవంతంగారు మా యింటికి రావడం, వెళ్ళిపోవడం అయిపోయింది. నేను యింటినించి బయల్దేరిన మరుక్షణంలోనే వచ్చారుట. అసలు మేమిద్దరం మా యింటి గేటులోనే ఒకర్నొకరు క్రాస్ అయివుంటాముట. నేను గేట్లోంచి బయటకి అడుగుపెట్టడం, ఆయన అడుగు లోపలికి వెయ్యడం — అలాగుట. ఇంకా చెప్తే,

మేమిద్దరం ఒకర్నొకరు క్రాస్ చేసుకుంటూ అడుగులు వేస్తున్నప్పుడే, నాకు జ్ఞాపకం లేకపోవచ్చుగాని, ఒకళ్నొకరు 'దారికడ్డంగా లెండి' అనుకున్నాముట, విసుగ్గా, ఒకళ్నొకళు ముఖాలెత్తి చూసుకోకుండానే. నన్ను మళ్ళీ పిలిపిద్దామనుకున్నారుట కాని ఆయనే వద్దన్నారుట. ఆయన మూడు సంచులపాలెంలో ఏదో పంచకింద టెంపరరీగా వుంటున్నారుట. గువ్వలపాలెంలో కాదుట. రెండుగుళ్ళపాలెంలోనూ కాదట. మూడు పంచలపాలెమూ కాదు. అయన్ని కలియాలంటే అక్కడకు వెళ్ళి ఎవర్నడిగినా చెబుతారట. ప్రస్తుతం నేనేమిటి రాస్తున్నానని అడిగేరుట. టేబుల్ మీద వున్న ఒకే ఒక కాగితం మీద ఏడేళ్ళగా రాస్తూ, తిరిగి రాస్తూ వున్న ఒక వ్యాక్యాన్ని చూపిస్తే, ఆయన చాలా సేపు ఏకాగ్రతతో చూసి, ఒకసారి పైకి చదివారట: 'నేనంటే రెండు మనుషులని యిప్పుడిప్పుడే తెలుస్తోంది' అని చదివి, ఖద్దరు లాల్చీ జేబులోంచి ఆకుపచ్చ స్కెచ్ పెన్నొకటి తీసి, ఆ వ్యాక్యం పక్కనే ఒక టిక్కుమార్కు పెట్టేరుట. దాన్ని నాకు చూపించారు. లేచి వెళ్ళిపోతూ, 'ఆయనికి యీ కాగితం యివ్వండి, సంతకం పెట్టేశాను' అన్నారుట. దాన్నీ నాకు చూపించారు. ఒక మాసిన పాత కాగితం మధ్యలో ఒక పెద్ద సున్నా, ఒక చిన్న సున్నా, రెండు టిక్కు మార్కులూ వున్నాయి, ఆయన సంతకంగా, ఎర్రటి స్కెచ్ పెన్‌తో గీసిందో, గీకిందో. ఆయన గేట్లోంచి వెళ్లడం మాత్రం మా గొప్ప వేగంగానట, మా గొప్ప ఊపుతోనట. ఎంత వేగంగా అంటే, ఆయన ఊపుకి గోడలో అమర్చిన గేటు వూడి ఆయనతో సహా కొంత దూరం యీడవబడిందట. ఆ వేగానికి, ఆ రాపిడికి ఒక దుమారం లాంటి మంటలేచి గోడల్ని కాల్చి పొగమరకల్ని వదిలేశిందిట. అంత దూకుడుగా, అంత విపరీతమైన రాపిడితో, ఉల్కలాగా దూసుకుని వెళ్ళిపోయారుట మూడు


పంచులపాలెంలోని ఏదో పంచకిందికి.

* * *

చుట్టూ చీకటి వెల్వెట్ కర్టెన్ పూర్తిగా దింపి నట్లుగా వుంది. నిశ్శబ్దం చుక్కచుక్కగా పడుతోంది అంతర్ శబ్దాన్ని వినిపిస్తూ. సరస్సులో వలస పక్షులు అప్పుడూ అప్పుడూ చిన్న చిన్న అంతరంగిక ధ్వనులు చేస్తున్నాయి, సైబీరియన్ శీతాకాలపు మంచు మృత్యువు యింటిమేషన్స్‌ని జ్ఞప్తికి తెచ్చుకుని భయంతో వణుకుతూ గాబోలు. దూరంగా బి.ఎస్.ఎఫ్. ట్రక్ ఫస్ట్ గేర్‌లో కొండ ఎక్కుతున్న చప్పుడు సుదీర్ఘంగా వినిపించింది.

సుశీల మెల్లగా వరండాలోకి వచ్చి నా పక్కన నిలబడింది. తల మీద చెయ్యి వేసి అతి వాత్సల్యంతో జుత్తు కదిపి రేపింది.

'లే, భోజనం చేద్దాం. చైట్లొచ్చాయి. పిల్లలు వెళ్ళిపోయారు. నువ్వు కథ పూర్తి అయిన మరుక్షణంలోనే అలిసిపోయి నిద్రపోయావ్. పద. నా



బంగారు దుమ్మలగొండివి కదూ, నా వజ్రాల పందికొక్కువి కదా, పద పద.' అని నిద్ర ముంచుకొస్తూవున్న నన్ను లోపలికి తీసుకుపోయింది, చెయ్యి పట్టుకుని, భోజనం పెట్టడానికి.

* * *

అలా రెండు సంవత్సరాలు. రెండు సీజన్లు. ఎలా గడిచాయో. ఉద్యోగంలో గొడవలు వచ్చినప్పుడు బూటి, బాబుట్టి, ఖుబ్బ సమావేశం చేసి సలహాలు యిచ్చారు. తేనె రంగు వెన్నెల్లో గోధూళి సమయాల యింద్రజాలపు గంటల్లోనూ, మేం పిలిచినప్పుడూ, పిలవకుండా కూడా కూడా వచ్చి, నా కథలు వినడం, వాళ్ల కథలు - అనేనేరే - చెప్పడం.

సుశీలకి మొదట కాస్త కొత్తగా అనిపించేదేమో గాని రెండు సీజన్ల తరువాత, మూడోసారి వచ్చినప్పుడు, తనకి బాగా దగ్గరయిపోయి చనువయిపోయారు. తను దూరంగావున్న ఊర్లోకి వెళ్ళి తిరిగి వచ్చినప్పుడు 'ఇదిగో బూటికి స్కార్ఫులు, బాబుట్టికి లోలక్కులు, ఖుబ్బకి రసగొల్లాలూ, సందేష్‌లు' అంటూ ఉత్సాహంతో, ఆనందంతో యింటినంతా నింపి, టేబుల్ మీద అన్నీ సర్ది పెట్టి, వాళ్ళ కోసం వేచి వుండేది ఒకోసారి. ముగ్గురికీ ఏమిటేమిటి యిష్టమో అని ఆలోచించుకుంటూ తినుబండారాలు తయారు చేయించేది. సుశీల పిలుపుకి ఒకరి తరువాత ఒకరు సిగ్గుగా, చిరునవ్వుల్తో వచ్చే వారు ద్వారాల్లోంచీ, కిటికీల్లోంచీ, సరస్సులోని నీళ్ళు బిందువులుగా వాళ్ళ జుత్తు మీద యింకా మెరుస్తూ వుంటే. సుశీల యిచ్చే కానుకల్ని చూసి వాళ్ళు పడే సంబరం గదినిండా గుబాళించేది. ఆ సీజను - ఆ ఆఖరి సీజను - దరిదాపు అంతా సుశీలతోనే గడిపారు. దేహం కదలికలతోనే తనని తాను ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ చేసుకునే సుశీల ఎంత మాటల పోగు అయిందని! నా స్టడీలో కూచుని నేను ఏదో రాసుకుంటూంటే, పడక గదిలో ఎన్ని మాటలు, ఎన్ని నవ్వులు, ఎన్ని పసిపిల్లల ఆటలు, పరుగులు! సౌభాగ్యం వెలివిరిసింది ఆ యింట్లో. ఆ ఆఖరి సీజను రోజుల్లో. కాని, ఫిబ్రవరి నెల రాగానే, వలస పక్షులు ముందు ఒకటీ రెండుగా, తరువాత గుంపులు గుంపులుగా తరలిపోయాయి. పిల్లలు కూడా ఆకాశంలోంచి సువార్తలు పంపిస్తూ ఎగిరిపోయారు.

* * *

యిరవయి ఏడేళ్ళ సర్వీస్ తరువాత, ఉద్యోగం విరమించి రేపే ప్రయాణం. అన్ని సామాన్లూ క్రేట్లలోనూ, పెద్ద పెద్ద ట్రంకుల్లోనూ, టీ చెస్ట్‌ల్లోనూ స్థిరబడి సిద్ధంగా వున్నాయి కేరియర్ల కోసం, లారీల కోసం. రెండు కేన్ కుర్చీలు మాత్రం మిగిలి వున్నాయి, అక్కడే వదిలేస్తాం కాబట్టి. సుశీల మూర్తీభవించిన వ్యాకులత్వం లాగా కూచుని వుంది ఒక కుర్చీలో. నేను కిటికీ దగ్గర నిలబడి సరస్సు వేపు చూస్తున్నాను. ఆకాశంలో శరత్కాలపు రంగురంగుల మేఘాలురాడానికి యింకా కొంతకాలం పడుతుంది. వర్షం, వర్షం వెనువెంబడే చలీ రావాలి. అప్పుడు వస్తుంది పక్షుల కాలం. సైబీరియాలో మంచు ఎడతెరిపిగా కురవడం మొదలు పెడ్తుంది. అప్పుడు పక్షులు వలస కార్యక్రమం మొదలుపెట్తాయి. ఇంకా పది, పదిహేను రోజులు పట్టవచ్చు. లేక సైబీరియాలో శీతాకాలం కాస్త ముందే ఆరంభం అయితే, పక్షులు త్వరలోనే రెండు మూడు రోజుల్లోనే రావడం మొదలు పెట్టొచ్చు.

పక్క బంగాళాకి వెళ్ళి ఆఖరి భోజనం చేశాం మిత్రులతో. కిందటి వారం అంతా పార్టీలూ, ఫోటోగ్రాఫులూ, కానుకలూ, వేదనా, ప్రశంసలూ. ఈ ఆఖరి రాత్రి తరువాత రేపే తెల్లవారుఝామున ప్లేన్ ఎక్కాలి.

యీ యింటినీ, యీ సరస్సునీ, యీ వూరినీ వదిలి, యీ యిరవయి ఏడేళ్ళ స్మృతి శకలాల్నీ మోసుకుని.

'రారు గాబోలు, మనం వెళ్ళేలోగా' అంది సుశీల.

'రారు.'

'మరి ఎప్పుడూ రారా మన దగ్గరికి?'

'రారు'

'మన ఊరు వెళ్ళిపోయాక అక్కడికి రారా?'

'రారు.'

మరెప్పుడూ రారా?

మరి జవాబు చెప్పలేని నాకు కళ్ళు సముద్రాలవుతున్నాయి.

సుశీల ఏమీ కనిపించని గాలిలోకి, కిటికీ ఫ్రేమ్ చేసిన ఆకాశపు చతురస్రంలోకి చూస్తూ ఏమనకుంటూందో నాకు కనిపించలేదు.

చాలా సేపు అలా ఆకాశంలోకి చూసి, స్వప్నంలోంచి చైతన్యంలోకి వచ్చినట్లుగా, ఆఖరికి అంది:

'రాలేరు వాళ్ళు, పాపం'

యిదొక కలకొలనులో కలకల. ప్రచండమైన కలయిక. ఇదొక నిర్వేద్యమైన వ్యూహం. యిదొక మహా సొరుదల. బరువుగా దిగులుగా యిదొక శక్తివంతమైన కుదుపు, 'బాధ్యత'లోకి నన్ను, మళ్ళీ, మళ్ళీ మళ్ళీ, ఎప్పుడూ.